స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు:- ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ

నంపుటం 16 • నంచిక 33 | హైదరాబాద్ | 4-2-63 | సోమవారం | 4 పేజీలు 7 నయాపైసలు

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ సంస్థ పునరుద్ధరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3

గత సార్వత్రికము మధ్యప్రదేశ్‌లో రద్దుచేయబడిన కాంగ్రెస్ సంస్థ వ్యవహారాలు చేపట్టడానికై కాంగ్రెస్ అధ్యక్షులు 24 గురు సభ్యులతో ఒక అడ్‌హాక్ కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ అడ్‌హాక్ కమిటికి రామేశ్వర్ దయాల్, మహాదేవ్ లోహ్లా కన్వీనర్.

భూసంస్కరణలపై కేంద్ర సలహాకమిటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3

భూసంస్కరణలపై కేంద్రసలహా కమిటీ పునర్ నిర్మించబడింది. ప్లానింగ్ కమిషన్ వ్యవసాయ విభాగపు సలహాదారు నాయకత్వములో శ్రీమన్నారాయణ్ ఈ అంశాన్ని చెప్పిదించారు. ప్లానింగ్ కమిషన్ రాష్ట్రాల్లోగూడా ఇటి కమిటీల మాదిరుల స్థాయిలో ఏర్పాటు చేయడానికై రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా ఇచ్చిందని తెలిపారు.

దేశపు అన్ని ప్రాంతాలు ఒకే స్థాయిలో అభివృద్ధి చెందాలి

కాంగ్రెసు కార్యకర్తల సభలో శ్రీ జగజీవనరాం ఉద్ఘాటన

హైదరాబాదు, ఫిబ్ర 3

దేశపు అన్ని ప్రాంతాలు ఒకేరీతిలో అభివృద్ధి చెందేలా చూడటమే కేంద్ర ప్రభుత్వ దృక్పథమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యమున నేడు సాయంత్రము గాంధీభవన్‌లో జరిగిన కాంగ్రెసు కార్యకర్తలసభలో కేంద్ర రవాణా కమ్యూనికేషన్‌ల మంత్రి శ్రీ జగజీవన్ రాం ఉపన్యసించుచు స్పష్టీకరించారు.

ఏరాష్ట్రము అభివృద్ధి కుంటుపడినా దేశమంతటి పైదాని ప్రభావము పొడసూపుతుందని వీరు ఆశించారు.

ఈసభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ గొట్టిముక్కల బ్రహ్మయ్య శ్రీ జగజీవన్ రామ్‌కు స్వాగతము చెప్పుచూ, ఆంధ్రప్రదేశ్ అర్థికాభివృద్ధివల్ల కేంద్రప్రభుత్వము అలక్ష్యముచూపుచున్నదనియు, తత్ఫలితముగా రాష్ట్ర ప్రజానీకములో విశేష అసంతృప్తి ప్రబలియున్నదనియు, కాంగ్రెసేతర పార్టీలు యీఅవకాశమును కాంగ్రెసు వ్యతిరేక ప్రచారానికై వినియోగించుచున్నవని హెచ్చరించారు. 3 కోట్లరూపాయల అదనపు వేయబడిన శ్రీ కైలాస్ వరర్ ప్రాజెక్టుమ కేంద్రము మంజూరు చేయకపోవడము, యెరోత్రమతో నిర్మింపబడిన రామచంద్రాపురము భారీవిద్యుత్పరిశ్రమ కర్మాగారమును ఎత్తివేయడము చూస్తే ప్రజలలో నిరుత్సాహము, కేంద్రప్రభుత్వము అన్నిరాష్ట్రాలను సమదృష్టితో చూడటములేదనే దుగ్ధ బాహాటముగా ప్రజలందరిలో ఉత్పన్నమయినవనియు యీపరిస్థితి సత్యము అరికట్టుటకు యూనియన్ మంత్రి కృషి చేయాలని కోరారు.

శ్రీ జగజీవనరామ్ ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్య సమరములో, దేశభక్తి కార్యక్రమములో మొదటినుండియు ప్రథమశ్రేణిలో నే ఉండుటగర్వకారణమనియు, రాష్ట్రపురాభివృద్ధిపట్లతాము శక్తివంచనలేకుండా కృషిచేయగలవని హామీయిచ్చారు. ప్రజాస్వామ్యము, సోషలిస్టు సిద్ధాంతాల విజయమునకై ప్రతికాంగ్రెస్ కార్యకర్తకృషిచేయాలని హితవిచ్చారు. రాష్ట్రఅర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ప్రసంగించారు. (ప్ర.వి.)

ఇద్దరు టికెట్‌లేని అరెస్టు

విశాఖపట్నం, ఫిబ్ర 3

కలకత్తానుంచి విశాఖపట్నం జిల్లాలో ప్రవేశించిన ఇద్దరు టికెట్ వాసులు అరెస్టు చేయబడినారు. వీరివద్ద భారత వ్యతిరేక ప్రచారక సాహిత్యము లభ్యపడినది.

వీరు నేపాల్ గుండా భారతదేశములో ప్రవేశించారని చెప్పబడుతున్నది.

చిలీలో పెక్కు ప్రాంతాలకు భూకంపపు తాకిడి

శాంటియాగో, ఫిబ్రవరి 3

నిన్న కొన్ని సెకండ్లసేపు భూమి కంపించడముతో చిలీలో పెక్కుప్రదేశాలందు భవనాలకు నష్టము కలిగింది. ఈ భూకంపపు తాకిడి శాంటియాగో, వాల్పారియాసో, ఎకాంకా ప్రాంతాలకు సంభవించింది. ఇలాటాలో గూడా భవనాలకు నష్టము కలిగింది.

పశ్చిమ బెంగాల్‌లో భూదాన ఉద్యమం

కలకత్తా, ఫిబ్ర 3

పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గము ఈ రాష్ట్రములో భూదాన ఉద్యమాన్ని తీవ్రతరము చేసేందుకు తగు సూచనలు చేయుటకు తొమ్మిదిమంది సభ్యులతో ఒక కమిటీని ఏర్పరచింది. ఈ కమిటీ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులతో సంప్రదించిన మీదట తన సూచనల రూపొందించగలదు.

అల్జీరియా ట్యూనీషియా వివాదం

మొరాక్కో మధ్యవర్తిత్వం

అల్జీర్స్, ఫిబ్ర 3

ట్యూనీషియా అధ్యక్షుడు హబీబ్ బోర్గిబా శత్రువులకు అల్జీరియా ఆశ్రయమిచ్చిందన్న ఆరోపణపై అల్జీరియా, ట్యూనీషియా ప్రభుత్వాలు దౌత్యపరమైన సంబంధాలు తెగదెంపులు చేసుకున్నవి. ఈ అంశాన్ని చర్చించేందుకు రాబత్‌లో ఫిబ్రవరి 11 న అల్జీరియా, మొరాక్కో, ట్యూనీషియా విదేశాంగ మంత్రుల సమావేశము జరుగుతుంది. అల్జీరియా, ట్యూనీషియాల మధ్య మొరాక్కో మధ్యవర్తిత్వము వహిస్తున్నది.

కాంగ్రెస్ అధ్యక్షులు విజయవాడ రాక

విజయవాడ, ఫిబ్ర 3

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప నేడు ఉదయము (రైలులో) హైదరాబాదు నుంచి యిక్కడకు వచ్చారు.

కేంద్రరక్షణ ఉత్పత్తులశాఖ సహాయ మంత్రి శ్రీ కొత్తపల్లి రఘురామయ్య, గుంటూరు జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వెనిగళ్ల పత్రనారాయణ ప్రభృతులు స్టేషనులో ఆయనకు స్వాగతము చెప్పారు.

పట్టణజిల్లా కాంగ్రెసుసంస్థల ప్రతినిధులు, హరిజన హరిజన క్రైస్తవ సంస్థల సభ్యులు కాంగ్రెస్ అధ్యక్షులవారికి పుష్పమాలాలంకృతులు చేశారు.

తర్వాత శ్రీ పరమేశయ్య కేంద్రమంత్రి శ్రీ కొత్తపల్లి రఘురామయ్యతోకలిసి కారులో గుంటూరుకు వెళ్ళారు. కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప గుంటూరు, కృష్ణాజిల్లాల్లో 8 రోజులపాటు పర్యటిస్తారు.

చైనాలోని యుద్ధ ఖైదీలకు ఉత్తరాలు

న్యూఢిల్లీ, ఫిబ్ర 3

చైనాలోని యుద్ధఖైదీలకు వ్రాసే ఉత్తరాలపై చిరునామా పూర్తిగా వుండాలనీ, క్రింది వివరాలుండాలనీ తంతి, తపాలా శాఖ డైరెక్టరు జనరలు కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేసింది.

1. రెజిమెంటల్ నెంబరు, హోదా, పేరు (చిరునామాదారు రెజిమెంటు లేదా సర్వీసు వివరాలివ్వరాదు). 2. యుద్ధఖైదీ నెంబరు (తెలిస్తే) 3. శిబిరం చిరునామా పూర్తిగా వుండాలి, శిబిరం చిరునామా తెలియకపోతే. "కేరాఫ్ 5 సి ఎ.పి.ఒ. న్యూఢిల్లీ" అనే చిరునామా వ్రాయాలి. 4. కవరుపై భాగాన ఎడమవైపు" యుద్ధఖైదీల సర్వీసు"అని వ్రాయాలి. కవరుకు వెనుకవైపున ఉత్తరం వ్రాసేవారి పేరు, చిరునామా ఇంగ్లీషులో వ్రాయాలి, ఉత్తరం వ్రాసే వ్యక్తి జాతీయ సాయుధదళాలలో పని చేస్తూ వుంటే ఆయన తన యూనిట్ చిరునామా లేదా బంధువు చిరునామా వ్రాయాలి.

చైనాలోని యుద్ధ ఖైదీలకు ఉత్తరాలను సాధారణ పోస్టులో పంపడానికి తపాలాఛార్జి అక్కరలేదని యిదివరకే ప్రకటించబడిన విషయం పాఠకులకు విదితమే.

బెంగుళూరులో ప్రిన్స్ సిహనోక్

బెంగుళూరు, ఫిబ్ర 3

కాంబోడియా అధిపతి ప్రిన్స్ నొరోడోమ్ సిహనోక్ నేటి ఉదయము ఇక్కడి హిందుస్థాన్ యంత్రపరికరాల ఫ్యాక్టరీని సందర్శించారు. సిహనోక్ బృందము గడియారాల ఫ్యాక్టరీని గూడా దర్శించినది.

ప్రతి గృహము రక్షణ శిబిరంగా మారాలి

యువక సంక్షేమసంస్థ సభలో శ్రీ జగజీవన్‌రాం హెచ్చరిక

హైదరాబాదు, ఫిబ్ర 3

నేడు రాజభవన్ దర్బారు హాలులో ఆంధ్రప్రదేశ్ యువక సంక్షేమసంస్థ ఆధ్వర్యమున జరిగిన నిర్మాణ కార్యకర్తలసభలో యూనియన్ రవాణా కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జగజీవన్ రామ్ ప్రసంగిస్తూ చైనీయుల దురాక్రమణను విజయవంతముగ యెదుర్కొనుటకు ప్రతి గృహం రక్షణ శిబిరంగా మారాలనియు, ప్రతిపౌరుడు సైనికుడుగ పరిగణించుకోవాలని హెచ్చరించారు. శ్రీ జగజీవన్ రామ్‌కు సంస్థ అధ్యక్షుడు శ్రీ కె.యం.ఖాన్ స్వాగతములెత్తుతూ సంస్థ ఆశయములు, కార్యక్రమములను నివేదించారు.

శ్రీ జగజీవన్ రామ్ తన ఉపన్యాసంలో చైనా దురాక్రమణలోని ప్రధాన లక్ష్యములను స్పష్టము చేయుచు ఆసియా ఆఫ్రికా ఖండములు భారత దేశపు నాయకత్వము క్రింద ఉండుటను ప్రపంచ దేశములు గుర్తించుటను చైనా నాయకులు సహింపలేకపోయినారనియు, అభివృద్ధి కార్యక్రమములను, ప్రజాస్వామ్య విధానాలను విచ్ఛిన్నముచేసి ప్రపంచ కమ్యూనిజం స్థాపనకు దోహదము చేయుటకై తమప్రయత్నాములు చేసినారని వక్కాణించారు. భారతదేశం సాంప్రదాయ సంస్కృతులను నమ్మినదని ఆది నుండి మానవకోటి కల్యాణము కొరకే పాటుపడుచుండెననియు రాష్ట్రవిస్తరణ కాంక్ష భారతదేశ చరిత్రలోనే కానరాదనియు యూనియన్ మంత్రి ఉద్ఘాటించుచు అభివృద్ధి కార్యక్రమములపట్ల ప్రజలు అత్యంత శ్రద్ధవహించుచు యువకులు ప్రజాస్వామ్యం పటిష్టంగ చేయాలని ఉద్బోధించారు.

సమావేశం ప్రధాన కార్యదర్శి శ్రీ పి.వి. రామకృష్ణారావు కృతజ్ఞతాభివందనముతో ముగిసి రి. వాల్డ్ మెంటు సభ్యులు శ్రీ యం. ఆర్. కృష్ణ. శ్రీ కె.వి. ముత్యాలరావు సమావేశమునకు హాజరయినారు.

(వ. వి.)

విధి వ్రాత

కరాచి, ఫిబ్ర 3

ఒక బస్సు టక్కు డీకొన్న ప్రమాదంలో కొద్దిలో తప్పించుకున్న స్త్రీ నాల్గు గంటలలోగా మరో ప్రమాదానికి గురై మరణించింది. ఈ మెటాంగా నుండి క్రిందపడగా పైనుండి వచ్చిన బస్సు క్రిందికి వచ్చి నిన్న లాహోరులో చనిపోయింది.

ఉద్యోగులకు నెల జీతం అప్పు

మంజూరు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాదు, ఫిబ్ర 3

జాతీయ రక్షణ నిధుల ప్రభుత్వోద్యోగులకు వీలుకల్పించుటకు వడ్డీ లేకుండ ఒక నెలజీతమును ప్రతి ఉద్యోగికి మరజూరు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మొత్తం 10 వాయిదాలలో తిరిగి ప్రతిఉద్యోగి చెల్లించవలసి ఉంటుంది. రాష్ట్రములోని ఉద్యోగుల సంస్థలు యీ వాయిదాలు 20 వరకు పెంచాలనికోరుతూ ప్రభుత్వాన్ని అర్థించింది

ట్రెయినింగ్ పాఠశాలలలో ఉపాధ్యాయసిబ్బంది తగ్గింపు

హైదరాబాదు, ఫిబ్ర 3

అత్యవసర పరిస్థితినిపురస్కరించుకొని రాష్ట్రంలోని ట్రెయినింగు పాఠశాలలలో ఉపాధ్యాయ సిబ్బందిని అధికంగా తగ్గిస్తూ విద్యాశాఖ డైరెక్టరు కార్యాలయం ఉత్తర్వులు జారీచేసింది. ప్రతిసెక్షనుకు ఒక ఉపాధ్యాయుడే అన్ని బోధనా విషయాలను నిర్వహించాలని సూచించినది. ఈ సంవత్సరము ట్రెయినింగు పాఠశాలలకు ఇంగ్లీషు బోధనావద్దతులు నిర్బంధంగా పరీక్షా విషయంగా ప్రవేశపెట్టబడిన దృష్ట్యా, పరీక్షలకు సంసిద్ధత చేసేతరుణంలో ఈ తగ్గింపులు ఉపాధ్యాయ విద్యాశాఖలలో ఆందోళన కలిగించుటవలన, రాష్ట్ర ఉపాధ్యాయసంఘము సంవత్సరపు మధ్యలో ఈతగ్గింపులు కాన్పించలేనులు పరీక్షాఫలితములపై ప్రభావముచూపగలవని అధికారుల దృష్టికి తీసికొని వచ్చినది.

20 వ తేదీన కాంగ్రెస్ కార్యవర్గసమావేశం

పరిశీలింపబడే ప్రధానాంశం

న్యూఢిల్లీ: ఫిబ్ర 3

ఈనెల 20 వ తేదీన సమావేశము కాగల కాంగ్రెసు వర్కింగ్ కమిటీ కొలంబో ప్రతిపాదనలు వానిపై చైనా కదలరుస్తున్న ధోరణిని ప్రధానముగా చర్చించగలదని ఎ.ఐ.సి.సి. ప్రతినిధి ఒకరు తెలిపారు.

అత్యవసర పరిస్థితి కారణముగా కాల నిర్ణయము లేకుండా వాయిదా వేయబడిన సంస్థాగత ఎన్నికల విషయము ఈ సమావేశములో చర్చింపబడే అవకాశం ఉన్నదని తాముభావించడంలేదని ప్రతినిధి అన్నారు. పార్లమెంటు, శాసన సభలకు జరుగవలసిన ఉపఎన్నికల గూర్చి నిర్ణయం తీసుకోవ నివరి ప్రభుత్వరాగాని, కాంగ్రెసు కార్యవర్గంకాదని వీరు తెలిపారు.

చైనా 'అనుకూల సమాధానం'

ఇతరుల కళ్లు కప్పడానికేనని సింహళ దినపత్రిక వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఫిబ్ర 3

సరిహద్దు వివాదం విషయంలో ఉభయదేశాల సంభాషణలకు ఉపక్రమించడానికిముందు కొలంబో ప్రతిపాదనలను మినహాయింపులు లేకుండా చైనా పూర్తిగా ఆమోదించాలని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ పట్టుదలగ ఉండడం న్యాయసమ్మతమని "టైమ్స్ ఆఫ్ సిలోన్" పత్రిక కొలంబో ప్రతిపాదనలను భారతదేశం ఆమోదించడంపై వ్రాసిన సంపాదకీయ వ్యాఖ్యలో పేర్కొన్నది.

చైనా వైఖరి స్పష్టంగా వున్నదనీ, చైనా అంగీకారం తెలియచేయడము కేవలం, దురాక్రమణవల్ల సాధించిన ఫలితాలను వదులుకోనన్న చైనా నిర్ణయాన్ని మనిషూపిస్తూ మనకాయ చేద్దామన్న వుద్దేశమేననీ, కొలంబో ప్రతిపాదనలను భారతదేశం పూర్తిగా ఆమోదించక, "కొలంబో ప్రతిపాదనలు అలా వుండనీయండి, మేము వుండవలసినచోట వుంటాం, సంభాషణలు సాగనీయండి" అని చైనా చెప్పుకున్నదనీ ఆ సంపాదకీయంలో పేర్కొనబడింది.

కొలంబో ప్రతిపాదనలకు చైనా అనుకూల సమాధానం చెప్పినదని చైనా సింహళ ప్రధానమంత్రులు చేసిన సంయుక్త ప్రకటనలో వెల్లడించబడినదనీ స్వప్రయోజనం కోసమే ఈ అస్పష్ట వైఖరిని చైనా అనుసరిస్తున్నదని ఆ పత్రిక వ్యాఖ్యానించింది.

దేశరక్షణ కృషిలో ప్రమత్తత తగదు

జనసంఘ నాయకుడు డాక్టర్ రఘువీర అభిప్రాయం

పాట్నా, ఫిబ్ర 3

చైనీయులు అణుఆయుధాలతయారు చేయ ప్రయత్నించుతుండటం ఒక్క భారతదేశానికే కాక పూర్తి పసిఫిక్ ప్రాంత రాజ్యాలకే ప్రమాదమని జనసంఘ నాయకులు డా. రఘువీర నేడు అభిప్రాయపడినారు.

చైనా ఏకపక్షముగా యుద్ధాన్ని విరమించినదని, శేష కొలంబో ప్రతిపాదనల అది అంగీకరించగలదని తలచి దేశరక్షణ సన్నాహాలపట్ల మనం ప్రమత్తముగా ఉండరాదని నిర్లక్ష్యాన్ని కనపరచరాదని డా. రఘువీర సూచించారు. దురాక్రమణదారు చెడు తలంపులను ఎదుర్కొనడానికి దేశాన్ని సైనికరీత్యా పటిష్టము చేయాలని నిర్బంధమైనదని శీఘ్ర రక్షణ ద్వారా జాతీయ సైన్యాన్ని పెద్దఎత్తులో నిర్మించాలని జనసంఘ నాయకుడు కోరారు.

క్షత్రియధర్మం మన దేశీయులకు సాంప్రదాయమయినది. మన రక్షణ కృషికి పథకాన్ని వేయుటలో యీ అంశాన్ని విస్మరించరాదని అన్నారు.

60 మంది కటాంగా కిరాయా సైనికులు

లియోపోల్డ్‌విల్, ఫిబ్ర 3

కాంగో-అంగోలా సరిహద్దుప్రాంతగల దిలోలోని పోర్చుగీసు అధికారులు కటాంగానాయకుడు మోంబే కిరాయా సైనికులు 60 మందిని తమ అదుపులోకి తీసుకొని చాపవద్దగల అయుధాలు లాగుకున్నారు.

సమితి భారతసైనికులకు పట్టుబడకుండా ఉండడానికయి ఈ కిరాయా సైనికులు ఇక్కడకు వచ్చారు.

నగరానికి ఇద్దరు కేంద్రమంత్రుల రాక

హైదరాబాద్, ఫిబ్ర 3

కేంద్ర రవాణా కమ్యూనికేషన్స్ మంత్రి శ్రీ జగజీవన్ రామ్, ఆహార వ్యవసాయమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేటి ఉదయము ఒకరోజు మకాముకై హైదరాబాద్ వచ్చారు.

వీరికి బేగంపేట విమానాశ్రయములో ఎ.పి.సి.సి. అధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్య, రాష్ట్రమంత్రులు మీర్ అహ్మద్ అలీఖాన్, శ్రీ పి.వి. నరసింహారావు, శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, శ్రీ వి.వి. గురుమూర్తి, శ్రీమతి టి.ఎన్. సదాలక్ష్మి, డా. ఎమ్.వి.ఎస్. లక్ష్మీనరసయ్య, స్టేట్ టిచర్స్ యూనియన్ పి.ఆర్.ఒ. శ్రీ పి.వి. రామకృష్ణారావు గారలు స్వాగతము చెప్పారు.

నగరములో ప్రభుత్వోద్యోగుల సహకార స్టోర్సు

మూడుచోట్ల యేర్పాటు

హైదరాబాద్, ఫిబ్ర 3

చిక్కడపల్లిలో ప్రభుత్వోద్యోగుల సహకారవినియోగస్టోర్స్‌కు ఎం. గోవిందరాజ్ పిళ్ళై ప్రారంభోత్సవము చేశారు ఇట్టి డిపోలు రాజధాని నగరములో పది చోట్ల ప్రభుత్వోద్యోగులకయి 10 యేర్పరచబడుతవి. ఇవి పాలీనా 2 కోట్లరూపాయల సరుకుల విక్రయించగలవని అంచనా. చిక్కడపల్లిలో కాక గరీబ్‌నగర్, సనత్‌నగర్‌లలో గూడా ప్రభుత్వోద్యోగులసహకారవినియోగ స్టోరులు యేర్పరచబడినవి.

ఇంకా ఇట్టి స్టోర్స్ చార్‌మినార్ సుల్తాన్‌బజార్, బషీర్‌బాగ్‌లలో ఒకటి, రెండు రోజులలో యేర్పరచబడగలవు.

పంచాయతీల అధికారాలు

గ్రామ అత్యయిక కమిటీలకు ప్రభుత్వం అప్పగించదు

హైదరాబాద్, ఫిబ్ర 3

పరిచాయతీల అధికారాల గ్రామ అత్యయికకమిటీలకు యిచ్చే ఉద్దేశము ప్రభుత్వానికి లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి స్పష్టముచేశారు ఈరెంటి మధ్య ఏమయినా పొరుపు తలెత్తితే ప్రభుత్వం వానిని పరిచేయగలదని తెలిపారు.

రాష్ట్ర శాసనసభలోని ప్రతిపక్ష నాయకురాలు శ్రీమతి ఎ. కమలాదేవి శాసనమండలిలోని ప్రతిపక్షనాయకుడు మక్దుమ్ మొహియొద్దీన్ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ సెక్రటరీయట్ సభ్యులు శ్రీ వై.వి. కృష్ణారావుకు తదితరుల గోపాల రావు గారలు తమకు సమర్పించిన మెమొరాండానికి సమాధానమిస్తూ ముఖ్యమంత్రి పైవిధంగా తెలిపారు.

ఎవరెస్టు శిఖర ఆరోహణ

శాన్‌ఫ్రాన్సిస్కో, ఫిబ్ర 3

ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించడానికి తొలి యునైటెడ్ స్టేట్సు బృందము నేడునేపాల్‌కు బయలుదేరింది. ఈఇట్టులో మొత్తము 30మంది కలరు.

60 మంది కటాంగా కిరాయా సైనికులు

లియోపోల్డ్‌విల్, ఫిబ్ర 3

కాంగో-అంగోలా సరిహద్దుప్రాంతగల దిలోలోని పోర్చుగీసు అధికారులు కటాంగానాయకుడు మోంబే కిరాయా సైనికులు 60 మందిని తమ అదుపులోకి తీసుకొని చాపవద్దగల అయుధాలు లాగుకున్నారు.

సమితి భారతసైనికులకు పట్టుబడకుండా ఉండడానికయి ఈ కిరాయా సైనికులు ఇక్కడకు వచ్చారు.

నగరానికి ఇద్దరు కేంద్రమంత్రుల రాక

హైదరాబాద్, ఫిబ్ర 3

కేంద్ర రవాణా కమ్యూనికేషన్స్ మంత్రి శ్రీ జగజీవన్ రామ్, ఆహార వ్యవసాయమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేటి ఉదయము ఒకరోజు మకాముకై హైదరాబాద్ వచ్చారు.

వీరికి బేగంపేట విమానాశ్రయములో ఎ.పి.సి.సి. అధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్య, రాష్ట్రమంత్రులు మీర్ అహ్మద్ అలీఖాన్, శ్రీ పి.వి. నరసింహారావు, శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, శ్రీ వి.వి. గురుమూర్తి, శ్రీమతి టి.ఎన్. సదాలక్ష్మి, డా. ఎమ్.వి.ఎస్. లక్ష్మీనరసయ్య, స్టేట్ టిచర్స్ యూనియన్ పి.ఆర్.ఒ. శ్రీ పి.వి. రామకృష్ణారావు గారలు స్వాగతము చెప్పారు.

వరిధాన్యం నిల్వచేయు పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ నిర్ణయం

కలకత్తా, ఫిబ్ర 3

ప్రతిజిల్లాలోను కనీసం వెయ్యి మణుగుల వడ్ల చొప్పున అత్యవసర పరిస్థితిలో వినియోగానికై నిలువచేయు పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నేడు నిర్ణయించింది. ఈ ధాన్యము రాష్ట్రముఖ్యమంత్రి కనుసన్నలలో ఉండగలదు.

నేడు జరిగిన పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సమావేశానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు అతుల్యఘోష్ ఎమ్. పి. ముఖ్యమంత్రి పి.సి. సేన్ హాజరయినారు. వీరు రాష్ట్రములోని వివిధ జిల్లాలలో ధాన్యము సేకరణకై పశ్చిమబెంగాల్ కాంగ్రెస్ కమిటీ ప్రారంభించిన వడ్ల సేకరణ స్కీమ్ ప్రగతినిసమీక్షించారు. జాతీయ అత్యవసర పరిస్థితి దృష్ట్యా ప్రజలు ప్రభుత్వానికి తెల్లించవలసిన వమ్ముబుడాలు కిరాయా బకాయాలలో 50 శాతము అయినా కనీసము సూలు చేసేందుకు కాంగ్రెస్ వాదులు తోడ్పడాలని ఈ సమావేశములో కోరబడింది.

ఢిల్లీలో ప్రభుత్వోద్యోగులకు స్టోర్స్

కంటోన్మెంటు ధరలకు సరుకుల అమ్మకం

న్యూఢిల్లీ, ఫిబ్ర 3

ఈనెలు మూడిలో ప్రభుత్వోద్యోగుల నిమిత్తము ఢిల్లీలో ఒక కేంద్ర స్టోర్సు యేర్పాటు చేయబడుతుంది. ఆయా ప్రభుత్వోద్యోగుల నివాసవాడలలో ఈస్టోర్సు శాఖలు ప్రారంభించి ఉంటాయని తెలుస్తున్నది. ఉద్యోగులకు ఈ స్టోర్సు ద్వారా కంటోన్మెంటు ధరలకు సరుకులను అందచేయడము జరుగుతుంది.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ ఉద్యోగుల నిమిత్తము ఇలాంటిస్టోర్స్‌ను యేర్పాటుచేయాలని సూచించబడుతోంది. ఢిల్లీలో స్టోర్స్ నిర్వహణలో అనుభవము గడించిన తరువాత కేంద్రప్రభుత్వము ఈ పథకాన్ని బొంబాయి, కలకత్తా, మద్రాసువంటి యితర ముఖ్య నగరాలకు కూడా విస్తరింపచేస్తుంది.

గోవాలో మద్యపరిశ్రమపైపన్ను

పాంజిమ్, ఫిబ్ర 3

గోవా, డామన్, దయ్యాల్లో ఈ నెల మొదటి తేదీనుండి మద్యపరిశ్రమపై విధించు వారిశ్రామికపన్నులో చేసిన హెచ్చింపులందు పరిశ్రమము రద్దుచేయబడినది.

జవాన్లకు ట్రాన్సిస్టర్ సెట్లు

న్యూఢిల్లీ, ఫిబ్ర 3

మధ్యప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ ఎన్.ఎల్. గంగ్వాల్, జాతీయ పౌరసంఘం అధ్యక్షులు శ్రీమతి ఇందిరా గాంధీ మనకవాన్ల కొరకుగాను 123 ట్రాన్సిస్టర్ సెట్లు, 15 థర్మామీటర్ ప్లాస్కులు అందచేశారు.

థాగ్లా నుండి పూర్తిగా చైనీయుల ఉపసంహరణ

తేజ్‌పూర్, ఫిబ్ర 3

థాగ్లాకొండలనుండి పూర్తిగా చైనీయులు ఉపసంహరించారని నేఫా సెంట్రల్ కమిషనర్ ఖాటరింగ్ తెల్పారు.

థాగ్లా, ఇరియా, చైనా, భూటాన్ కూడలి ప్రాంతము. ఇచ్చటనుండి చైనీయులు థాగ్లాపై గత సంవత్సరము సెప్టెంబర్ 8 న తేదీన దాడిచేశారు.

పశ్చిమ బెంగాల్‌లో భూదాన ఉద్యమం

కలకత్తా, ఫిబ్ర 3

పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గము ఈ రాష్ట్రములో భూదాన ఉద్యమాన్ని తీవ్రతరము చేసేందుకు తగు సూచనలు చేయుటకు తొమ్మిదిమంది సభ్యులతో ఒక కమిటీని ఏర్పరచింది. ఈ కమిటీ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులతో సంప్రదించిన మీదట తన సూచనల రూపొందించగలదు.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు

రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ ఉద్యోగుల నిమిత్తము ఇలాంటిస్టోర్స్‌ను యేర్పాటుచేయాలని సూచించబడుతోంది. ఢిల్లీలో స్టోర్స్ నిర్వహణలో అనుభవము గడించిన తరువాత కేంద్రప్రభుత్వము ఈ పథకాన్ని బొంబాయి, కలకత్తా, మద్రాసువంటి యితర ముఖ్య నగరాలకు కూడా విస్తరింపచేస్తుంది.

కార్మికులకై గృహ వసతి పథకాలు

1961 లో 15 వేల ఇండ్ల నిర్మాణం

న్యూఢిల్లీ, ఫిబ్ర 3

కేంద్రప్రభుత్వపు సహాయక పారిశ్రామిక గృహవసతి స్కీంక్రింద 1961 లో రాష్ట్ర ప్రభుత్వాలు పరిశ్రమలయజమానులు కార్మికసహకార సంస్థలుపదిహేనువేల ఇండ్లు నిర్మించాయి.

1961 సంవత్సరపు గృహవసతి కార్యక్రమాలపాలపై నిర్ధంచేయబడిన నివేదికలో పై ఇండ్లుకాక దాదాపు 13 వేల ఇండ్లు నిర్మాణదశలో ఉన్నటులు వెల్లడింపబడింది. రాష్ట్రాలలో పారిశ్రామిక కార్మికులకై మన రాష్ట్రంలో నిర్మింపబడిన ఇండ్లు అధికము. ఇవి 3883 ఉన్నాయి, బిహార్‌లో 2901 ఉత్తరప్రదేశ్‌లో 2280 ఇండ్లు కట్టబడినవి.

బిహార్ రాష్ట్రంలో 5722 ఇండ్ల నిర్మాణానికి ప్లాను వేయబడగా నిర్మించబడిన ఇండ్లు 2801, మహారాష్ట్రంలో 3594 ఇండ్లనిర్మాణానికి పథకం వేయబడింది. ఉత్తరప్రదేశ్‌లో నిర్మింపబడిన ఇండ్లలో 50 శాతము ఇండ్లు నిర్మింపబడినవి.

హిందూ జీవన విధానముపై పరిశోధనా గ్రంథం

న్యూఢిల్లీ, ఫిబ్ర 3

కార్ల్ మార్క్స్ "క్యాపిటల్" పద్ధతిలో హిందూ జీవన విధానముపై పరిశోధనాగ్రంథాన్ని ప్రచురించుటకు హిందూమహాసభ ఉద్దేశిస్తున్నది కలకత్తాలో జరిగిన హిందూ మహాసభ సమావేశములో హిందూసమాజవిధానముపై పరిశోధనల జరిపించ నిర్ణయించింది.

కరాచిలో రెండవ మూనెశుద్ధి కర్మాగారం

కరాచి, ఫిబ్ర 3

పాకిస్థాన్ ప్రభుత్వం కరాచిలో 6 కోట్ల 70 లక్షల రూపాయలతో మరో మూనెశుద్ధి కర్మాగారస్థాపనకు మంజూరు ఇచ్చినది. దీనిలో రు. 4 కోట్ల 70 లక్షల విదేశీ చూరక ద్రవ్యము కావాలి. ఈ రెండవ మూనెశుద్ధి కర్మాగారములో పటా 8 లక్షల 90 వేల టన్నుల మూనెను శుద్ధంచేయవచ్చు.



గత నెల 23 న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి గోదావరి రైల్వే స్టేషన్‌లో రాజమండ్రివారు ఘనస్వాగతమిస్తున్నప్పటి దృశ్యము.
ఇక్కడ చిత్రంలో మహిళలు శాలలు రక్షణనిధికి విరాళముగా తమబంగారువగలను ముఖ్యమంత్రికి సమర్పించుటం చూడవచ్చు.

ప్రస్తుతాంశం:

ఆఫ్రికాలో చైనా వైఖరి గురించి అనుమానాలు

కాంగో వ్యవహారం చక్కదిద్దిన యునైటెడ్ నేషన్స్

కాంగో వ్యవహారం చివరికిసుఖాంతమయింది. యునైటెడ్ నేషన్సు సంస్థ ఈ వ్యవహారములో జోక్యం చేసుకున్నప్పుడు ఇదిదానివిశాలనాదికే దారుతీసిందని అనేక మంది అన్నారు. వారిజోస్యం ఫలించకపోవడమేగాక యునైటెడ్ నేషన్సు సంస్థ ఘన విజయము సాధించిందనడానికి నిదర్శనము.

ఈవాదుమనము ఒక్కవారి వెనక్కి తిరిగి గతాన్ని సింహావలోకనము చేస్తే కనిపించేదేమిటి? కాంగో వ్యవహారం క్లిష్ట పరిస్థితుల్లో ఉంది; ఈ సంస్థ భవిష్యత ఎలా ఉరుటుందోనని ఆందోళనపడుతున్న రోజుల్లో కొందరు యునైటెడ్ నేషన్సు సంస్థ చొరవగా, శీఘ్రమైన చర్యలు తీసుకోవడం లేదని ఆక్షేపించారు. కొందరు ఈసంస్థ తన హద్దులు మీరి వ్యవహరిస్తోందని విమర్శించారు. కాని ఫలితాలను బట్టి చూస్తే యునైటెడ్ నేషన్సు చాలా చాకచక్యతతో ప్రవర్తించిందనే ఒప్పుకోవాలి. అంతే కాదు. అభ్యుదయ భావాలు గల దేశాలు, ప్రజలఆశయాలనుపరిశీలించగలిగిన సంస్థగా ఇది రూపొందిందని మొత్తంమీద అందరూ ఒప్పుకుంటారు. ఒకవైపున ధైర్య సాహసాలతో ప్రవర్తిస్తూ, మరో పంక్తి తొందరపాటు లేకుండా కట్టుదిట్టంగా వ్యవహరించడం వల్లనే కథ సుఖాంతమయింది. ఈ సుఖపర్యవసానములో మనం, యెంతో త్యాగం చేసిన కాంగో తొలి ప్రధాని పాట్రిస్ లుముంబాను, విమాన ప్రమాదంలో హఠాత్మరణము చెందిన హామర్ షెల్డును సంస్మరించకుండా ఉండలేము.

ఈకాంగోసమస్యా పరిష్కారంలో శాంతి దేశము ప్రముఖమయినపాత్ర వహించింది. మనకి శాంగోకి సంబంధమేమిటి? మనకెందుకీ బాధ్యత అని ప్రశ్నించవచ్చు. కాని ప్రపంచం ఏకకుటుంబంగా వర్ధిల్లాలన్నలక్ష్యసాధనకి మనము వహించే బాధ్యతనుబట్టే సహజముగా ఈకార్యక్రమములో పాల్గొనవలసి వచ్చింది. అంతే కాదు కాంగో దేశము విచ్ఛిన్నము కాకూడదన్నదున విశ్వాసము కూడా యిందుకుకారణము. కనికాంగోలో తటస్థమైన అనేక చిక్కు సమస్యలవల్ల చికాకుపడి మనము ఈ బాధ్యతలు వదులుకుంటే బాగా అని కొందరు అభిప్రాయపడి ఉండవచ్చు. కాని అనుభవంలో మనము అనుసరించే విధానము యెటువంటదో అర్థము చేసుకోవాలంటే రెండుఉదాహరణములనుపరిశీలించాలి. ప్రపంచములో కాంతి సహకారాలూ, అంతర్జాతీయ భద్రతా పరిరక్షించేందుకు గాను యునైటెడ్ నేషన్సు కట్టుదిట్టమైన సర్వసంగ్రహశక్తులుగా ఆశయాలు మొదలైనది. స్వాతంత్ర్యాన్ని సంపాదించుకుంటున్న ఆసియాఆఫ్రికా దేశాల ఆశయాలకి భంగకరముగా మనము వ్యవహరించకూడదన్నది రెండవది. వీనిలో మొదటిఅంశము పైన వివాదము యేమిలేదు. యునైటెడ్ నేషన్సును పటిష్ఠము చేయాలని అందరూ చెప్పేదే. ఇక రెండవఅంశం దగ్గరే వేచి వల్లా. "మన సమస్యలు మనకి చాలవా? ఇతరుల సమస్యలు నెత్తిన వేసుకోవడము యెందుకు?"- అని కాని ఈవిధముగా వాదించేవారు వేట అంతర్జాతీయ పరిస్థితులమర్మము చెసుకోలేదనే అనాలి. యీ వాదు ప్రపంచములో ఒక్క దేశమూ ఇతరులతో సంబంధము లేకుండా నిశ్చయించుకోలేదు. మనము అనుకున్నంతగా ఇతరులకు సహాయము చేయలేకపోవచ్చు కాని మన శక్తి ఉన్నంతవరకూ మన బాధ్యతలను విస్మరించకూడదు. స్వాతంత్ర్యము సంపాదించడానికి పూర్వమూ దరిమిలా కూడా మనము ఇతరులసహాయము పొందుతూ వచ్చిన సంగతి మరచిపోకూడదు. అంతే కాకుండా అటు వలస శాస్త్రాల యుగానికి ఇటు ఆసియా ఆఫ్రికా దేశాల పునరుజ్జీవనానికి మధ్య భారత దేశావతరణ ఒక సంధియుగం అన్న సంగతికూడా గమనించాలి. ఈ చారిత్రక అంశాన్ని గమనిస్తే దానితో పాటు కొన్ని బాధ్యతలుకూడా మనం వహించాలి అనిపిస్తుంది. భారత దేశముస్వతంత్రమై అభ్యుదయ పథ లో పురోగమించడం కొత్తగా స్వతంత్రమైన అనేక దేశాలకి ఉత్సాహకరంగా ఉత్తేజకరంగా పరిణమించింది. మనము కూడా వారిపై పెత్తనం చెలాయించడానికి పూనుకోలేదు. మాతోజోడీనవస్తు పొందిన దేశాలనుంచి మనము గ్రహించవలసిన అంశాలు ఎన్నో ఉన్నాయని మన మూ గుర్తించాము. పరస్పరశ్రేయోభివృద్ధి కొరకే మనము పాటుపడుతున్నాం.

ఈ పరిస్థితిలో రైనావాయి ఆఫ్రికా వారితో మీరు మేమూ ఒకటేనని అంటూ భుజమూ, భుజమూ రాసుకుని తిరగడము కొంత విచిత్రంగానే కనిపిస్తుంది. దీనిని గురించి జరుగుతున్న ప్రచారము చూస్తే ఆఫ్రికా దేశ నాయకులకే అనుమానముగా ఉంటూన్నది. రేపొద్దున ఏకుమేకై కూర్చోదు గదా అని వారూ భయపడుతూనే ఉన్నారు. ఆఫ్రికాలో చేరి పిల్లిమీద యెలుకనూ, ఎలకమీద పిల్లినీ యెక్కించి, యెక్కడతరాటాలు తెచ్చి పెడతారోనని వారికి ఆందోళన గానే ఉంది రైనావారివైఖరి అర్థము చేసుకోవడంలో కష్టం ఏమి లేదు. యునైటెడ్ నేషన్సు సంస్థలో రైనావారి సభ్యత్వము లేదు కాబట్టి వారు యెవరికీ జవాబుదారీ వహించనక్కర లేదు. అంతర్జాతీయంగా వివిధ దేశాల మధ్య స్నేహసౌహార్దాలూ, శాంతిసెలకోవాలన్న నమ్మకము కూడా వారికి లేదు కాబట్టి వారు బాధ్యతారహితముగా విచ్చలవిడిగా వ్యవహరిస్తారు.

(ఆకాశవాణి హైదరాబాదు కేంద్రము వార్తా విభాగము పౌజన్యముతో)

ఆకాశవాణి అనుసంధాన సంఘం

ఫిబ్రవరినుంచి తిరిగి ఏర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్ర 8

రేడియో సమాచార మంత్రిత్వశాఖకు అనుబంధించబడిఉన్న ఆకాశవాణి అనుసంధాన సంఘం అయిదుగురు అధికార సభ్యులు, మరోఅయిదుగురు అనధికార సభ్యులతో తిరిగి ఏర్పాటు చేయబడింది.

రేడియో, సమాచార మంత్రిత్వశాఖ కార్యదర్శి ఈ సంఘానికి అధ్యక్షులుగాను, ఆకాశవాణి శోతల అనుసంధాన పరిశోధన విభాగము అసిస్టెంటు డైరెక్టరు ఈ సంఘానికి కార్యదర్శిగాను ఉంటారు. ఈ సంఘములో ఆలిండియా రేడియో డైరెక్టరు జనరల్, దేప్యూటీ డైరెక్టరు జనరల్ (లైసెన్సులు) తంతి తపాలాశాఖ డైరెక్టరు జనరల్, ఆర్థిక, రక్షణ సమన్వయ మంత్రిత్వశాఖకు చెందిన సంధానా విభాగం అభివృద్ధి అధికారి (ఎలక్ట్రికల్) ఇతర అధికార సభ్యులుగా ఉంటారు. అనధికారసభ్యులతో ఆకాశవాణి నిర్వాకులసంఘం ప్రతినిధి శ్రీ జి. కె. శంకర్ (మద్రాసు) రేడియో తయారీదారుల సంఘం ప్రతినిధి శ్రీ ఆర్. ఎల్. ముల్ చందాని, (బొంబాయి) శ్రోతల సంఘాలకు చెందిన సమన్వయకర్తలు ప్రతినిధులు ఢిల్లీ మేయరు శ్రీ నూర్ ఉద్దీన్ అహమ్మద్, న్యూఢిల్లీకి చెందిన శ్రీ వి. శెట్టిల్ రావ్, అహమ్మదాబాదుకు చెందిన శ్రీమతి ఉమా రావుకూడా ఉన్నారు.

ఈ సంఘము యొక్క పదవీ కాలము ఫిబ్రవరినుంచి రెండు సంవత్సరాలు ఉంటుంది.

వాడకందారుల సహకార సంఘాల క్రొత్త కార్యక్రమం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

ఈ నెల 11,12 వ తేదీలలో లక్నోలో జరిగే వివిధ రాష్ట్రీయ సహకార శాఖల మంత్రుల సమావేశంలో వాడకముదారుల సహకార సంఘాలకు చెందిన క్రొత్త కార్యక్రమము అమలుకుగాను ఇంతవరకు తీసుకొన్న చర్యలను పరిశీలించి, ప్రస్తుత సంవత్సరము ఆఖరుకు ఈ పథకము స్థిరపడడానికిగాను అవసరమైన చర్యలను గురించి చర్చించబడుతుంది.

50 వేలకు పై చిలుకు జనాభాగల వివిధ నగరాలు, పట్టణాలలో త్వరలోనే సుమారు 200 సహకార టోకు అమ్మకము స్టోర్సులు, మరో వాల్గు వేల ప్రాథమిక స్టోర్సులు ప్రారంభించబడతాయి. జాతీయ అత్యవసర పరిస్థితి దృష్ట్యా అందరికీ సమముగా వాడకము సరుకులు సకనమైనధరలకు పరఫరా అయ్యేలా చూడడానికిగాను కేంద్రము ప్రారంభించిన ఒక పథకం క్రింద ఈ కృషి కొనసాగుతోంది.

ఈ పథకానికి అవసరమైన ఆర్థిక సహాయం పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే అందజేస్తున్నది. ఇందుకుగాను కేంద్రము దాదాపు రూ. 10 కోట్లు సహాయం చేస్తున్నది. సరఫరాకు సంబంధించిన ఏర్పాట్లు విషయమై సలహాలు ఇచ్చేందుకుగాను సమన్వయ సంఘాలు మద్రాసు, గుజరాతు, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాలు, ఒరిస్సాలలో చెలకొల్పబడినాయి. ఇతర రాష్ట్రాలలో వీటి ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవడము జరుగుతోంది. వాడకముదారుల సహకార సంఘాల శీఘ్రప్రగతివృద్ధికిగాను అనువైన చర్యల విషయమై ప్రభుత్వానికి సలహాలు ఇచ్చేందుగాను ఒక జాతీయ సలహా మండలికూడా ఏర్పాటు చేయబడింది.

వాడకముదారుల స్టోర్సులకు వస్తాలు సరఫరా చేసేందుకుగాను చెక్స్‌టైల్ కమిషనర్ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇటువంటి స్టోర్సులకు కేంద్ర, రాష్ట్ర గిడ్డంగులనుంచి ఆహారధాన్యాలు సంపాదించబడతాయి. వాడకముదారుల స్టోర్సులకు టోకు ధరలకు సరుకులు పుష్కలముగా సరఫరా కావడానికిగాను ప్రయివేటు రంగంలోని ముఖ్యమైన ఉత్పత్తిదారులతో సంప్రదించి ఏర్పాట్లు చేస్తున్నారు.

హరిజన నాయకులకు సన్మానాలు

గోనవీడు సభలో

తిరువూరు, ఫిబ్ర 8

గంపలగూడెం ఫిర్కా అస్పృశ్యతా నివారణ, జాతీయ సమైక్యతా మహాసభ గతనెల 27 వ తేదీ సాయంత్రము తిరువూరు తాలూకా హరిజన సేవక్ సంఘాధ్యక్షులు శ్రీ పేట కావయ్య యం. ఎల్. ఏ. అధ్యక్షతన గోనవీడు గ్రామములో జరిగినది. ఆంధ్రప్రదేశ్ హరిజన సేవక్ సంఘపుపాధ్యక్షులు శ్రీ వేముల కూర్మయ్య, కృష్ణాజిల్లా కలెక్టరు జనరల్ పి. వి. శ్రీ వేణుగోపాల్ ఐ. ఏ. యస్. జిల్లా వెల్ ఫేర్ ఆఫీసరు యమ్.డి. సంజీవరావు తిరువూరు సమితి ప్రెసిడెంటు శ్రీ నన్నక రామకృష్ణయ్య, శ్రీ పేట కావయ్య, శ్రీ రామచంద్రయ్యగార్లను కూలూకా హరిజన సేవక్ సభముఖతపుప ఇద్దరుకార్యాలనిచ్చి సత్కరించియున్నారు. ఆంధ్రప్రదేశ్ హరిజనసేవక్ సంఘ కార్యదర్శి శ్రీ పూటుకూరి నరసింహారావుగారు పెద్దలందరిని ప్రజలకు పరిచయం చేసియున్నారు. పెద్దలు తమకు జరిపిన సన్మానమునకు కృతజ్ఞతలు తెలియ జేయుచూ ప్రస్తుత అంతరాదపరిస్థితులలో జాతీయ సమైక్యతకు చేయవలసినకృషి, ప్రజల బాధ్యత, అస్పృశ్యతా నివారణ, హరిజనోద్ధరణ కార్యక్రమములను గురించిన్ని, రక్షణ నిధి, గ్రామరక్షణ సంఘముల కర్తవ్యములను బోధించిరి

ఆరోజు పుదయం గోనవీడులో శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులు గ్రంథాలయంవద్ద జాతీయ పతాకావిష్కరణ జరుపబడెను. ఫిర్కా అస్పృశ్యతా నివారణ కార్యకర్తల సమావేశము శ్రీ మురుకుట్ల వెంకటప్పయ్యగారి అధ్యక్షతక్రింద జరుపబడెను.

(1) తిరువూరు తాలూకా వెనుకబడిన గ్రామములు గనుక అస్పృశ్యతా నివారణకు ప్రత్యేక కార్యక్రమమును అఖిలభారత హరిజనసేవక్ సంఘము వారు నడిపించాలనిన్నీ (2) రాష్ట్రంలో ప్రచారకులకు యివ్వవలసిన వేతనములు 3 మాసములనుంచి రాష్ట్రప్రభుత్వము గాంటు యివ్వనందున సతమతమైపోయినందున వానిని వెంటనే యివ్వించుమనిన్నీ (3) హరిజనులు తమ శాలనిని యొక్కవభర్తు శ్రమలకుగాను నిర్మించుకొనినందున వారు చెల్లించవలసిన ఋణములు ఆపుచేయించుమని పై సమావేశంలో తీర్మానించుట జరిగినది.

అనుమతిలేని ఇనుము, ఉక్కుసరుకుల వర్తకం

హైదరాబాదు, ఫిబ్రవరి 8

ఇనుము ఉక్కు (కంట్రోలు) ఉత్తర్వు క్రింద పరుకు నిలవదార్లుగా రిజిష్టరు కాని సంస్థలవారు ఇనుము, ఉక్కు సామగ్రి విక్రయిస్తున్న ఉదంతాలను గురించి హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కంట్రోలు పరుకుల శాఖ డైరెక్టరుకు తెలియవచ్చింది.

ఇనుము, ఉక్కు (కంట్రోలు) ఉత్తర్వు అయిదవ క్లాజు ప్రకారము హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కంట్రోలు పరుకులశాఖ డైరెక్టరు లేదా ఇనుము, ఉక్కు శాఖ కంట్రోలరు యొక్క ప్రత్యేక లేక సాధారణ లిఖిత పూర్వక ఉత్తర్వులో వున్న లేదా చేర్చిన షరతులననుసరించి తప్ప యీ ఉత్తర్వు వాలుగవక్లాజుక్రింద ఇనుము, ఉక్కుసరుకులు పొందిన వ్యక్తి కూడా తనవద్దనున్న ఆ పరుకును విక్రయించకూడదు. లేదా అందుకు సమ్మతించకూడదు.

సుస్పష్టమైన శాసన నిబంధనల దృష్ట్యా లైసెన్సు పొందని వర్తకులు అధికారము పొందకుండా కంట్రోలు విధించిన ఉక్కుసరుకుల వర్తకం చేయడానికి వీలుండదు.

చాలాసంస్థలు ఏర్పడి చెప్పుకోతగినంత శాలమునుంచి వ్యాపారము చేస్తున్న దృష్ట్యా వ్యాపారం పూర్తిగా మూసివేయబడినందువల్ల వారి కష్టాలను తగ్గించడానికి వీలుగా క్రింది సూచనలు చేయబడినాయి. అమలు పరచబడని గ్రామీణప్రాంతాలకు తమ వ్యాపారాన్ని మార్చుకోదలిచిన సంస్థ ఆర్థికముగా, పటిష్ఠముగాఉంటే అటువంటి ప్రాంతాలకు ఆ సంస్థను నమోదయిన పరుకు నిల్వదారుగా నియమించడము జరుగవచ్చు గ్రామీణ ప్రాంతాలకు తమ వ్యాపారాన్ని మార్చుకోదలచని సంస్థలు సంఘముగా ఏర్పడడానికి ప్రోత్సహించవచ్చు ఆ సంఘాన్నే నమోదయిన నిలువ దారుగా నియమించవచ్చు.

ఈ దృష్ట్యా లైసెన్సు లేని డీలర్లు వారి వ్యాపారవివరాలు, నిలువఉన్న పరుకు వివరాలు దీనికి సంబంధించిన ఇతర వివరాలను 1968 ఫిబ్రవరి 28 వ తేదీ వరకు హైదరాబాదులోని కంట్రోలు పరుకుల డైరెక్టరు కార్యాలయానికి స్వయముగా తెలుపుకోవాలని విజ్ఞప్తిచేయడమైనది. దీనివల్ల 1968 సంవత్సరము ఇనుము, ఉక్కు (కంట్రోలు) ఉత్తర్వు పరిధిలోకి వారి సరుకు తెచ్చుటకు వీలుకలుగుతుందేమో పరిశీలించడము జరుగుతుంది యీ ఆదేశాన్ని అనుసరించని వారి పై ఎట్టి సూచనలేకుండా తగువిధమైన చర్యలు తీసుకోబడతాయి.

హిందీతరగతుల సమాపర్తనోత్సవము

హైదరాబాద్, ఫిబ్ర 8

గతనెల 27 న దక్షిణభారతహిందీ ప్రచారసభ ఆంధ్ర కార్యాలయ ప్రాంగణమున దక్షిణ భారత హిందీ ప్రచారసభ, మద్రాసు కార్యార్థులు శ్రీ డి. శ్రీనివాస అయ్యంగార్ అధ్యక్షతన హిందీతరగతుల సమాపర్తనోత్సవము జరిగినది.

హిందీ ప్రేమి మండలి కార్యదర్శి శ్రీ చదాపాకల నరసిహమూర్తి సభికులకు స్వాగతముచెబుతూ శ్రీ వేంకటేశ్వర హిందీ విద్యాలయము దినదినాభివృద్ధి గాంచుచున్నదనియూ, పందలకొలది మంది హిందీసభ్యులనిచుచున్నారనియూ వివరిస్తూ మండలి తరపున జంటనగరాలలో వివిధ కేంద్రములలో హిందీ ఉచితతరగతులు నడుపుటకు యేర్పాట్లు జరుగుచున్నవని చెప్పిరి.

అధ్యక్షులు శ్రీ శ్రీనివాసఅయ్యంగార్ దేశ సమైక్యతకు హిందీ నేర్చుకొనుట ఎంతో అవసరమని, దక్షిణ భారతములో హిందీప్రచారము దినదినాభివృద్ధి గాంచుచున్నదని ఉపన్యసించిరి.

ఆంధ్ర సంస్కృత శాఖాధికారి శ్రీ కవ్వగంటల లక్ష్మణ శాస్త్రి హిందీ భాషతోపాటు సంస్కృతమును నేర్చుకొనవలసిన అవసరమును విశదీకరిస్తూ సంస్కృత భాషా పదములు కొన్ని హిందీలో భిన్న అర్థములలో ప్రయోగింపబడుచున్నవనియు, కావున వాటిని యథాతథముగ ఉపయోగించుట యెంతో ప్రయోజనకరమనీ సలహా ఇచ్చిరి.

హిందీప్రేమి మండలి అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ విధాన సభా సభ్యులు శ్రీ వి.వి. రాఘవాచారిగారు ఉపన్యసిస్తూ హిందీ తెలుగుభాషలలో పోలిక పరిశోధన జరిపి వాటిని ఇంకా సమర్థవంతము చేయుటకు యెంతో కృషి జరుపవలసి ఉన్నదంటూ యెక్కువమంది మహిళలు హిందీ చదువుటవలన హిందీప్రచారము ఇంటింట అతిసులభముగా జరుగుచున్నాయి.

ఆంధ్రప్రదేశ్ హిందీభాషాధికారి శ్రీ జగదీశ ప్రసాద్ చతుర్వేది తరగతులలో ప్రథమ, ద్వితీయ, తృతీయ లుగా వచ్చినవారికి బహుమతులిచ్చిరి.

దక్షిణ భారత హిందీప్రచారసభ-ఆంధ్ర కార్యదర్శి శ్రీ ఎట్టూరి లక్ష్మీనారాయణ శర్మ గారు హిందీ ప్రేమి మండలి హైదరాబాదు పట్టణములో హిందీప్రచారమునకు చేస్తున్న కృషిని వివరిస్తూ హిందీ ప్రచారాలకు వ్యతిరేకము యెలాంటిదో చక్కగా వివరించారు.

హిందీవిద్యార్థి శ్రీ బి. బాలసుబ్రహ్మణ్యం వందనసమర్పణ జాతీయ గీతముతో సభ జయప్రదముగా ముగిసినది.

తూర్పు గోదావరిజిల్లా కొత్తపేటలో రాష్ట్ర ముఖ్యమంత్రికి గతనెల 28 న ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ యం. వి. ఎస్. సుబ్బరాజు, జిల్లాలోని ప్రముఖులు స్వాగతమిచ్చినప్పటి చిత్రం. చిత్రంలో కుడికి ముఖ్యమంత్రికి స్వాగతం చెబుతున్నట్లు ఆయనపై పూలచల్లుతున్న దృశ్యం. అదేరోజున రాజోలులో జరిగిన బహిరంగసభలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రసంగాన్ని విరమించి వైపునకు వచ్చిన అశేషప్రజానీకాన్ని చూడవచ్చు. రక్షణనిధికి భూరివిరాళాలిచ్చి తోడ్పడవలసిందని సభలో ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

చైనాకు ఉత్తర వీట్నాం మద్దతు

మాస్కోతో విభేదాల సందర్భంగా

సైగాన్, ఫిబ్ర 8

మాస్కో-పెకింగ్ లమధ్య ఏర్పడిన సిద్ధాంత విభేదాల సందర్భ గాంభీర్యాన్ని ఉత్తర వీట్నాం నిన్న స్పష్టంగా చైనాను బలపరుస్తూ అభిప్రాయము వెల్లడించింది కల్మష పూరితాలైన కోలు సామ్రాజ్యవాదాన్ని పరివారాలనుండి రక్షించాలనని హనోయ్ రేడియో ప్రసారములో పేర్కొనబడింది.

13-17 మధ్యవయసు గల బాల బాలికలకు శిక్షణ

మంచి కట్టుబాట్లతో ఉండాలని రాష్ట్ర విద్యామంత్రి

గుంటూరు, ఫిబ్ర 8

గతనెల 29 న ఇక్కడ సెయింట్ జోసెఫ్ టైపింగ్ కాలేజీలో జరిగిన బి-ఇడి. విద్యార్థినుల సభలో రాష్ట్ర విద్యామంత్రి శ్రీ వి.వి.జి. రాజు వర్తమానము 18-17 యేండ్ల మధ్య వయస్సుగల బాలబాలికలకు క్రమశిక్షణతో కూడిన తర్ఫీదు యివ్వవలసిన అవసరము ఎంతయినా ఉన్నదన్న అభిప్రాయాన్ని వ్యక్తము చేశారు.

స్కూలు ఎన్.సి.సి. విద్యార్థినులు రాష్ట్రమంత్రి శ్రీ వి.వి.జి. రాజుకు గౌరవవందనం సమర్పించారు. సభకు హాజరయిన ప్రముఖులలో గుంటూరు డివిజన్, అదిభాషాధికారులు శాలబి రెక్టార్ ఫాదర్ బాలయ్య ఫాదర్ అమృతయ్య, స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు కలరు

రివరెండ్ మదర్ స్టెనిస్లాస్ (కాన్వెంటు కరస్పాండెంటు) రాష్ట్రవిద్యామంత్రికి స్వాగతము చెప్పి సంస్థచరిత్రను వివరించారు.

రాష్ట్ర విద్యామంత్రి శ్రీ వి.వి.జి. రాజు తమ ప్రసంగములో పాశ్చాత్య దేశాలలోని ఉత్తమవిద్యా కేంద్రాలు స్త్రీల కొరకు ప్రత్యేక సంస్థలను నిర్వహిస్తున్నాయని అన్నారు. 18-17 యేండ్ల మధ్యవయస్కులయిన బాల బాలికలను వేర్వేరు విద్యాసంస్థలలో ప్రవేశపెట్టి వారికిగట్టికట్టుబాట్లక్రింద తగినంత శిక్షణ యివ్వవలసిన అవసరమున్నదని అన్నారు. పోస్టు గ్రాడ్యుయేట్ స్థాయికి చెంది విద్యనభ్యసించే విద్యార్థిని విద్యార్థులకు ఒక కళాశాలలో కలిసి చదువుకొనుటకు అనుమతించవచ్చునన్న అభిప్రాయాన్ని వెల్లడించారాయన. తెనాలిలో మహిళలకొరకు ఒక కాలేజీని కాన్వెంటు అధికారులు నెలకొల్పతలంచినందుకు విద్యామంత్రి శ్రీ వి.వి.జి. రాజు తమవర్గాన్ని వెల్లడిస్తూ మిషన్ అధికారులు విద్యారంగములో చేస్తున్న కృషిని ప్రస్తుతించారు

ఇండియాకు ఇతోధికంగా సహాయంచేయాలని సిడ్నీ పత్రిక హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

ఇండియా-ఆస్ట్రేలియాల మధ్య మరింత సన్నిహితమయిన సంబంధాలు ఏర్పాటుచేయాలనీ, ఇండియాకు ఇతోధికముగా సహాయం అందచేయాలనీ, ఆస్ట్రేలియాలోని ప్రముఖపత్రిక "సిడ్నీ బులిటిన్" సంపాదకీయములో విజ్ఞప్తిచేసింది.

భారతచైనాసంఘర్షణాన్ని పెంపొందించే విషయమై న్యూఢిల్లీలో జరుగుతున్న సంభాషణలలో ఆస్ట్రేలియా పాల్గొంటున్నందుకు హర్షము వెలిబుచ్చుతూ, ఆ పత్రిక యిలా వ్రాసింది. "ఈ సంభాషణలకు చాలా ప్రాముఖ్యతవుంది. అలీన విధానము అంటే శేషలము అహింసవాదనీ, శత్రువుకు లొంగిపోవడంకాదనీ, ఇండియా కాపాడుతున్నదన్న విషయం ఈ సంభాషణలవల్ల స్పష్టపరుచుకున్నది. ఇండియాకు తన మైత్రీబంధాన్ని మరింత దృఢపరుచుకోదానికి ఆస్ట్రేలియా కృషినిశ్చయమైవుందని కూడా వీటి వల్ల అవగతం అవుతోంది.

సరిహద్దాయుధాలను, సహజసిద్ధరక్షణను అస్ట్రేలియాకుకూడా ఇండియాకు, ఆస్ట్రేలియాకు అనేక అనుబంధాలున్నాయి. ఇండియాతో మరింత సన్నిహితమయిన సైనిక సంబంధాలను యేర్పాటుచేసుకోవడానికి సిద్ధమయిచుకున్నాము గనుక యితర రంగాలలో కూడా ఇకమీద యింత సన్నిహితంగాసంబంధాలనుఏర్పాటు చేసుకోవలసి ఉంటుంది. ఆస్ట్రేలియాలోని చర్చిలు, క్రీడాసంస్థలు, వ్యాపారసంస్థలు మొదలయిన వి భారతదేశంలో ఒక్కొక్కగ్రామాన్ని ఎన్నుకుని దాని ఆర్థికాభివృద్ధి పరచడానికి డబ్బు వైద్యసామగ్రిలు మొదలయినవి పంపి తోడ్పడినట్లయితే, ఇండియాలోని గ్రామీణులు కూడా ఆస్ట్రేలియాపట్ల శ్రద్ధాభక్తులు వహించడానికి అవకాశం కలుగుతుంది. అంతేకాక ఇదువల్ల ఆసియాలోని ఒక బలీయమయిన ప్రజాస్వామిక రాజ్యానికి సహాయపడినట్లుకూడా అవుతుంది కేవలం అధికార స్థాయిలో మాత్రమే ఉభయదేశాల మధ్య సత్సంబంధాలు వృద్ధిచేసాలదు-

పెకింగుపెట్టిన కొత్తవంక

కొలంబో ప్రతిపాదనలపై పార్లమెంటులో ప్రధాన మంత్రి సెనూయి చేసిన ప్రసంగాన్ని గురించి వ్యాఖ్యానిస్తూ సిడ్నీమార్నింగ్ హెరాల్డు ఇలా వ్యాఖ్యానించింది. సిక్కిం సరిహద్దు వెంట చైనా సైన్యాలు రెచ్చగొట్టే రీతిలో ప్రవర్తిస్తున్నాయని ఈ సందర్భంలో పేకింగువారిని ఫిర్యాదు చేసుకోవడం అంతర్జాతీయ పరిస్థితి అంతగా ఉద్రిక్తమైనదని సూచిస్తోంది. తూనుతలపెట్టిన సాహసానికి కారణాలని పన్నినవంకగా ఇదికనిపించకపోవడం. పెకింగ్ వ్రాసిన లేఖలో యీ నిరాధారమయిన ఆరోపణలు కొత్తదురాక్రమణలు నాందిపలికి కావుగదా అన్న శంకను ఇండియా ప్రభుత్వము పెలిబుచ్చిందంటే ఆశ్చర్యము లేదు- ఇటీవలి కూడా సంఘర్షణాత్మకలు చల్లాంకుండా చైనా అన్నలో ఆశ్యము పోస్తూనే ఉంటుందని అనుకోవచ్చును. చైనా విధానాన్ని ప్రతిఘటించడానికి ఇండియా, పశ్చిమ రాజ్యాలు రాజకీయ వైతృత్వాన్నీ, చాకచక్యాన్నీ ప్రదర్శించవలసి వస్తుంది.

కేంద్ర ఆరోగ్యమంత్రికి ఆరాంఘర్ సందర్శన

హైదరాబాద్, ఫిబ్ర 8

కేంద్ర ఆరోగ్య మంత్రిణి డా॥ సుశీలా నయ్యర్ నిన్న పుదయము స్థానిక ఆరామ్‌ఘర్‌ను సందర్శించారు. ఆరామ్‌ఘర్ వైద్యశ్రీమతి రోజామిత్రి ఎమ్.ఎల్.ఎ. తదితర ప్రాంత వర్గ నాయకులు కేంద్ర మంత్రిణికి సరిస్థవర్గ స్వాగతము చెప్పి ఆరామ్‌ఘర్ లోని వివిధ విభాగాలను చూపి అక్కడ జరుగుతున్న కృషిని వివరించారు.

ఈ సందర్భములో కేంద్రఆరోగ్య మంత్రిణి వెంటవున్న వారిలో రాష్ట్ర ఆరోగ్య మంత్రి శ్రీ వై. శివరామప్రసాద్ రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ సీనియర్ అధికారులు కేంద్ర ఆరోగ్యశాఖ ఆదనపు డైరెక్టర్ జనరల్ మేజర్ కె. ఎస్. రావు ప్రభృతులు గలరు.

అంతర్వేది క్షేత్రంలో మహాసత్రయాగం

రాజమండ్రి, ఫిబ్ర 8

శ్రీప్రహ్లాదుని జాలయోగియిలా ప్రకటనుసారం మహా సత్రయాగము ఇరుచుమించుగా రెండు సంవత్సరములనుండి ఇమ్మడిమెట్టు జిల్లా గోదావరములో జరుగుచున్నది. ఆ యజ్ఞమే తూర్పు గోదావరి జిల్లా అంతర్వేదిలో గత డిసెంబర్ 31 వ తేదీన ప్రారంభమైంది- ఇది యీనెల 8 వ తేదీన పూర్ణాహుతితో ముగియుచున్నది- ఈ సందర్భములో ఉపనయన వివాహాదిసంస్కారములు జరుగుచున్నవి- పూర్ణాహుతి మహావైభవముగా జరుగును. అన్నదానముకూడా యే కేదములేక వించిగా జరుగును. మహా పండితుల ప్రవచనములు, వేదాంతబోధ, యోగాభ్యాసాది సాధనలు మున్నగునవికూడా వేదోక్తముగా నిర్వహించబడుచున్నవి.

రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం

హైదరాబాద్, ఫిబ్ర 8

గత డిసెంబరు నెలలో 2872మంది గ్రంథాలయము సభ్యులకు 8290పుస్తకాలు ఇవ్వడం జరిగింది.

ఈనెలలో మొత్తం 2048 మంది గ్రంథాలయానికి వచ్చారు. మొత్తం 1675వ పుస్తకాలు ఇవ్వబడినాయి. బాలల విభాగములో చదువుదు సంఖ్య 2648. మొత్తము 2967 పుస్తకాలను కూడా ఇవ్వడము జరిగింది.

నిజామాబాదులో కలరా

హైదరాబాదు, ఫిబ్ర 8

నిజామాబాదులో కలరా సోకే ప్రమాదం వస్తుందనట్లు అంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రకటించింది. అందువల్ల 1960 వ సం. ఆంధ్రప్రదేశ్- (తెలంగాణా ప్రాంత)- అంటువ్యాధుల చట్టం నిబంధన 2 (1) లో పేర్కొనబడిన అన్ని అంటువ్యాధులను ఆ జిల్లా వైద్యాధికారి ప్రభుత్వము నందు నమోదు చేయవలసి ఉంటుంది.

IN THE COURT OF THIRD ASSISTANT JUDGE, CITY CIVIL COURT, HYDERABAD.

O. S. No. 60 of 1962

Between:-

The New Great Insurance Co. of India Ltd. Plaintiff

And

1. The Premier Insurance Co. Ltd. and others. Defendants

Claim for Recovery of Rs. 1325-44 Np.

To

Kurban Ali son of Shaik Madar, residing in Bazaarghat, Hyderabad A.P. Defendant No. 3

Whereas the Plaintiff above named has instituted a suit against you for the recovery of above said amount and whereas the summons have been issued to you through Court and through Regd. Post number of times which returned unserved and the case is finally posted to 16-2-1963 for hearing.

You are hereby required to be present in this Coutr on the said date of 16th February 1963 at 11 A. M. either in person or through a Pleader duly instructed by you to defend the said suit. In default of your appearance, please take notice that the above suit will be tried and disposed of in your absence by the Hon'ble Court.

By Order of the Court/

(A. ANAND REDDY)

31-1-1963 Advocate for Plaintiff

టెండర్ నోటీసు

పక్కార్ నగర్ లోని మా ఫ్యాక్టరీలో వున్నట్టి దిగువ నుదాహరించిన వస్తువులను యథాతథపు పద్ధతిని అమ్మకము చేయుటకు 12-2-1963 సా॥ 3-00 గం. లోపు దిగువ పంతకము చేసిన వారికి అందునట్లు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

(1)	ఖాళీమానె పీపాలు (45 గ్యాలన్లు పట్టునవి)	సుమారు 200
(2)	వివిధ సైజుల పాతటైర్లు	,, 281
(3)	తూనిక విగ్రహాలు	,, 3
(4)	పాత మోటార్ ట్రక్	,, 1
(5)	ఖాళీ ఆసిడ్ కూజాలు (2½ గ్యాలన్లు పట్టునవి)	,, 167
(6)	ఖాళీ గోనెసంచులు	,, 18,700
(7)	ఖాళీ మానెటిన్నులు 1 గ్యాలను 5 గ్యాలనులు పట్టునవి	,, 68

పై వాటి పూర్తి వివరముల జాబితాను యీ కార్యాలయము నుండి పొందవచ్చును. ఉద్దేశ్యముగలవారు వస్తువులను మా పక్కార్ నగర్ ఫ్యాక్టరీలో టెండర్లు పంపుటకుముందు తనిఖీ చేసుకోవచ్చును. టెండర్ల వెంట కోరబడిన డిపాజిట్ పైకము వేలమునకుగల వస్తువుల విలువలో 5% రేటు ప్రకారము నగదులో కాని లేక "గుడ్ ఫర్ పేమెంట్" అని పట్టిపై చేయబడిన చెక్కులద్వారా కాని చెల్లించవలెను. ఏ కారణము తెలుపకుండా ఏ టెండరయిన అంగీకరించుట లేక నిరాకరించుటకు మాకు హక్కుగలదు. పాట అనుకూలముగా లేనియెడల అమ్మకమునకుగల వస్తువులలో ఏ దానినైన నిలిపివేయుటకు కూడా హక్కుగలదు,

ఫతేమైదాన్ రోడ్: హైదరాబాద్ (ఆం-ప్ర) } సేల్స్ ఆఫీసర్ నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్.

టెండర్ నోటీసు

మెదక్ జిల్లా, పటన్ చేరు గ్రామములోగల ప్రభుత్వ కోళ్ళ ఫారము కోళ్ళ ఆహారపు దినుసులు తేది. 1-4-63 నుండి 31-3-64 (1963-64) వరకు సప్లయి చేయుటకుగాను సీలువేసిన టెండర్లు తేది. 14-2-63 మధ్యాహ్నము 2 గంటల వరకు తీసుకొనబడును. టెండరు దరఖాస్తు ఫారములు, వివరములు పౌల్ట్రీ ఆఫీసరు ప్రాంతీయ కోళ్ళఫారము, పటన్ చేరు, మెదక్ జిల్లానుండి రూ. 5-10 న. పై. డబ్బు రూపమునగాని, మనియార్డరు రూపమునగాని చెల్లించి పొందవచ్చును. టెండరు ఫారము ఖరీదు వాపసు యివ్వబడదు. టెండరు ఫారము మరియొకరికి చెల్లవేరదు. పదరు టెండర్ ఫారములు కార్యాలయము పనిచేయు రోజులలో కార్యాలయము పనిచేయు కాలపరిమితిలో పొందవచ్చును.

పౌల్ట్రీ ఆఫీసర్
ప్రాంతీయ కోళ్ళ ఫారము
పటన్ చేరు, మెదక్ జిల్లా.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

సికింద్రాబాద్ డివిజన్.

వేలం ప్రకటన

సికింద్రాబాద్ డివిజన్ సోకిదరల ధాన్యపు పొలములందు పండిన సుమారు 24,500 ల గోధుమ, బియ్యం, చక్కెర ఖాళీ గోనెసంచులను, దిగువ వివరముల ప్రకారము సికింద్రాబాద్ మారేడపల్లి 150 నెహెల్రూ నగర్ ఆఫీసు ఆవరణలో 16-2-1963 సా॥ 4-00 గం. లాట్లలో బహిరంగ వేలము చేయబడును.

మధ్యప్రదేశ్ బియ్యపు గోనెసంచులు	అంచనా	6000 సంచులు
ఉత్తరప్రదేశ్ బియ్యపు గోనె సంచులు	,,	1500 ,,
గోధుమ గోనె సంచులు	,,	15,000 ,,
చక్కెరవి	,,	2000 ,,

పైన పేర్కొనబడిన ఖాళీ గోనె సంచులను సికింద్రాబాద్, సంపు హౌస్ సెంట్రల్ గోదాముపద్ద ఆఫీసు పనివేళలలో ఉ॥ 8-30 నుండి 1-00 గం. మరియు సా॥ 4.00 నుండి 6-30 మధ్యన తనిఖీ చేసుకోవచ్చును.

వేలముయొక్క పూర్తి నిబంధనలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాదు, సికింద్రాబాదు ఎదుటగల అసిస్టెంట్ అసెసర్ అండ్ కలెక్టర్ కార్యాలయమునుండి పొందవచ్చును. పై నిబంధనలనుబట్టి వేలము నిర్వహించబడును.

పాటదార్లు కోరబడిన డిపాజిట్ రు. 500/- మున్సిపల్ ట్రెజరీలో 14-2-1963 ఉ॥ 11-00 గం. లోపున చెల్లించి అట్టి రసీదును వేలము సమయము పాటలో పాల్గొనునప్పుడు చూపించవలెను.

(సం.) ఎమ్. ధర్మరాజ్ మాథూర్
అడిషనల్ కమిషనర్,
హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.
సికింద్రాబాదు డివిజన్.

ఇది మనస్తత్వానికి సంబంధించినది...

మన పిల్లలను ఇరుగుపొరుగు పిల్లలతో పోల్చి చెప్పడం మంచిది కాదని మనస్తత్వ శాస్త్రజ్ఞులు అంటారు. ఈ విధంగా పోల్చడం వాళ్ళు చక్కగా పెరగడానికి ఆటంకమని చెప్తారు. మెట్రిక్ తూనికల విషయంలోనూ అంతే.

ఈ చిన్నపిల్లలు (మెట్రిక్ తూనికలూను) చక్కగా వృద్ధిచెందాలంటే యథాతథంగా స్వీకరించండి.

ఒక సేరుగానీ, పీళగానీ చేయడానికి వివిధ ప్రమాణాల మెట్రిక్ రాళ్ళను కలపడం మొదలుపెట్టకండి.

దీనివలన మీ కాలం వృధాకావడమే కాకుండా, మీరు నష్టపోవడం కూడా జరుగవచ్చు.

న్యాయముగాను, న్యాయముగాను క్రయవిక్రయాలు జరుగడానికి

మెట్రిక్ యూనిట్లను

నింపు అంకెలలో ఉపయోగించండి

అడి 62/347

హైద్రాబాద్-ఎ

406.4 మీ (740 కిలోసై)

మంగళవారం ఫిబ్రవరి 5

ఉ॥ 6 30 సుప్రభాత్, 6-35 కార్యక్రమ వివరణ, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, (విజయవాడనుండి రిలే). 6-55 మూకి ముఖ్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశం, 7-20 విజయవాడ వలె, 7 30 వి. యు. రాజార్కర్: ఖయాల్, 7-45 దేశభక్తి పాటలు, 8-00 ఆం-వా, 8-15 విజయవాడ వలె. 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 పేరంటం స్త్రీలకు (విజయవాడ నుండి రిలే), 1-30 వాద్యగోష్ఠి 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైద్రాబాద్ వి వలె, 2-10 ఉ-వా, 2-30 హైద్రాబాద్ వి వలె 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 నుగమ్ సంగీత్ 6-30 నగరవాణి 7-00 తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు 7-50 ఉ-వా, 7-45 రేడియో వార్తావాహిని 8-00 శ్రోతలకోరినపాటలు 8-30 తె. శాంత 8-55 నేటి అంశము 9-00 ఆం-వా, 9-15 ఢిల్లీనుండి రిలే, 9-30 విశ్వవిద్యాలయాలకు 10-00 వి. యు. రాజార్కర్: ఖయాల్, 10-30 ఆం-వా, 10-35 వి. ఉ. శోగ్: వయొలిన్, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాదు-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైద్రాబాదు ఎ వలె, 9.00 ప్రసార సమాప్తి.

48.82 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైద్రాబాదు ఎ వలె, 12-10 పేరుపు: విలయ విద్యాంసుడు 12-30 హైద్రాబాదు ఎ వలె, 2-00 వాతావరణ సూచన, తె. శాంత 2.30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-30 గ్రామ స్థల రేడియో గోష్ఠి 7-00 తె-వా, 7-15 గ్రామ స్థల కార్యక్రమము, 7-30 సాహిత్యనందిని సాహిత్య కార్యక్రమము, 7-45 హైద్రాబాదు ఎ వలె, 10-00 హరికథ (విజయవాడనుండి రిలే). 10-30 హైద్రాబాద్ ఎ వలె, 10-35 హరికథ 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-45 భక్తిరంజని: నరసింహ దాసు కీర్తనలు, 6-55 మూకి ముఖ్తావళి, 7-00 తె-వా, 7-15 నేటి విశేషం, 7-20 దేశభక్తి పాటలు 7-30 అందుకూరి యజ్ఞనారాయణ శాస్త్రి వయొలిన్ 8-00 ఆం-వా, 8-15 వి. ఎస్. శాలనుబ్రహ్మణ్యం: 9.00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానము 11-40 ఉన్నత పాఠశాలలకు (హైద్రాబాద్ నుండి రిలే), 12-10 భారతదేశము-వైవాహికము రూపకము 12 30 కార్మికుల కార్యక్రమం, (హైద్రాబాదు నుండి రిలే), 1.00 పేరంటం స్త్రీల కార్యక్రమము, 1-30 లలిత సంగీతం 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సాహిత్యనందిని (హైదరాబాదునుండి రిలే), 7-45 రేడియో వార్తావాహిని (హైద్రాబాదునుండి రిలే), 8-00 పాండవస్వర రూపకము, 8-30 కల్పిత శ్రోతలు కోరిన పాటలు 8-55 నేటి అంశం. 9-00 ఆం-వా. 9-15 రూపకము (ఆంగ్లం) (ఢిల్లీనుండి రిలే) 9-30 విశ్వవిద్యాలయాలకు (హైద్రాబాదు నుండి రిలే). 10.00 భీష్మ ప్రతిజ్ఞ కథా కాలక్షేపము దుర్భా వెంకట శాస్త్రి 10-30 ఆం-వా, 10-35 కథా కాలక్షేపము 11-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

ప్రస్తుతము నగరములో ఉన్న రాజస్థాన్ జానపద నృత్య నాటక కళాకారుల బృందము చార్మినారును 1వ తేదీన సందర్శించింది.

జాతీయ రక్షణనిధికి దాదాపు రు. 38 కోట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3

జాతీయ రక్షణనిధి కేంద్ర అకౌంటులో మ్యాథిల్లీలో ఈనేల లెక్కల ప్రకారం పూర్తి ఆయ్యే సమయానికి విరాళాల మొత్తం రూ. 37.72 కోట్లు ఉన్నది. ఈ మొత్తంలో యునైటెడ్ కింగ్డమ్‌నుంచి అందిన రూ. 25 లక్షలు, ఇతర దేశాలనుంచి అందిన రూ. 38 లక్షలు చేరి ఉన్నాయి, ఇదికాక జాతీయ రక్షణనిధికి దాదాపు 1,18,799 తులాలకు సమానమైన 13,65,198 గ్రాముల బంగారము, బంగారము నగలు విరాళముగా అందింది.

రాష్ట్రీయయువజన సంక్షేమ సంస్థ కార్యకర్తల సమావేశం

హైద్రాబాద్, ఫిబ్రవరి 3

కేంద్ర రవాణా కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జగజీవన్ రాం ఈనెల 4వ తేదీ వగలు 11 గంటలకు లేక్‌వ్యూ అతిథిగృహములో జరిగే రాష్ట్రీయయువజన సంక్షేమ సంస్థకు చెందిన నిర్మాణ కార్యకర్తల సమావేశములో ప్రసంగిస్తారు.

ఫార్వర్డు మార్కెట్లు కమిషన్ కొత్తఅధ్యక్షులు

శ్రీ ఏ- యస్- నాయక్ నియామకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3

వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖలో సంయుక్త కార్యదర్శి, శ్రీ ఏ- యస్- నాయక్‌ను ఫార్వర్డు మార్కెట్ల కమిషన్ అధ్యక్షులుగా నియమించారు. శ్రీనాయక్ వచ్చే వారము బొంబాయిలో తమ పదవిలో ప్రవేశిస్తారు.

ఇండియాలోని గ్రామాలకు సహాయం

బ్రిటన్ పట్టణాలచే

లండన్, ఫిబ్రవరి 3

కుటీరపరిశ్రమలను నెలకొల్పుకొనడము ద్వారా భారతదేశములోని 200 గ్రామాల ప్రజలు స్వయం పోషకులుగా జీవించడానికి బ్రిటనులోని పట్టణాలూ, నగరాలూ సహాయపడనున్నవి. "దారిద్ర్యముపై యుద్ధము ఉద్యమము" శాఖాలుకు లండన్ శాఖ ఈ సంగతిని ప్రకటించినది ఇట్లా భారత గ్రామాలు ఆర్థికాభివృద్ధికి సహాయపడే పద్ధతిపై భారతగ్రామాలను దత్తత చేసుకొనడము అంటారు. అవసరమున్న గ్రామాలకు పశువులనూ, వ్యవసాయ పరికరాలవంటి వాటిని బ్రిటనుంచి ఉచితముగా సప్లయి చేయడము ద్వారా బ్రిటిష్ పౌరులూ- భారతీయుల మధ్య స్నేహిభావృద్ధికి దోహదపడుతారు.

ఆంధ్రప్రదేశ్, కడప జిల్లాలోని 22 గ్రామాలకు సహాయపడేందుకు గ్లాడెస్టర్‌లో పౌ 10,000లు విరాళముగా సంతరించుతున్నారు. ఇప్పటికే పౌ 600లు సంతరించారు. ఇంతవరకూ చేసిన సహాయానికి కృతజ్ఞత చెబుతూ గ్లాడిస్టర్ మేయరుకు కడపజిల్లానుంచి జాబువచ్చినది.

మహారాష్ట్రలోని దౌండ్ ఖేడి గ్రామానికి సహాయపడేందుకు బ్రాన్ ఫర్డు-ఆవన్-ఆవన్‌లో పౌ 400లు సంతరించుతున్నారు. దారిద్ర్యముపై నివారణ ఉద్యమము శాఖాలుకు స్థానిక సంఘము ఇప్పటికే పౌ 200లు వసూలు చేసినది. మిగతా సొమ్ము ఫిబ్రవరి ఆఖరుకు వసూలు చేయగలమనుకొంటున్నారు.

లేఖావళి

పామర్రు వంతెన

ఆర్యా!

ఇటీవల పామర్రులో కొత్తగా వంతెనను నిర్మించారు. ఆ వంతెన చాలా ఎత్తుమీద వున్నది. వంతెన ప్రక్కల గోడలేకపోవడంచేత పిల్లలు, వృద్ధులు క్రింద పడిపోవడమే కాకుండా బండ్లు, చిన్నకార్లు మున్నగునవి కూడా పడిపోయినవి. ఇట్లాగే వున్నట్లయితే ఇంకా చాలా ప్రమాదాలు జరుగుతాయి గనుక వంతెన ప్రక్కలగోడను వెంటనే కట్టించాలని ప్రభుత్వం వారికి మనవి చేస్తున్నాను.

ఇట్లు
కోగంటి దుర్గా
పామర్రు:— మల్లికార్జునరావు

సవ్యాప సవ్యములు

ఆర్యా!

కుశేతర కార్యములయందు సవ్య శబ్దమునకు "కుడి" అనియు అపసవ్య శబ్దమునకు "ఎడమ" అనియు ఐపుశాలమునుండి యనేక స్థలములలో ఘంటాఘోషముగానుడువుచున్నారు. "వామమర్థోనుభావతి" అనిశాస్త్రము. పై శబ్దములకు శాస్త్రమున ననుస్యూతముగ వచ్చు పద్ధమునకు విపర్యయముగ మన్నది. శాస్త్రోక్తార్థమునకు ప్రాధాన్య మియ్యవలయునా? లేక పరంపరోక్తార్థమునకు ప్రాముఖ్యమియవలయునా? అనిసంశయము సంభవించినది. కావ మహాశయ సమాధానోక్తులకై చందర్చిచకోర న్యాయమున వేచియున్నాను.

ఇట్లు
తి.బు. కనిష్కార్థిక
సింహాచార్యులు

శ్రీ డి. వి. సుబ్బారావు వర్ధంతి

పామర్రు, ఫిబ్రవరి 3

భారతీసమితి ఆధ్వర్యమున ఇటీవల శ్రీ దత్తాత్రేయ విద్యాలయములో నటరాజశేఖర శ్రీ డి. వి. సుబ్బారావుగారి వర్ధంత్యుత్సవము జరిగింది. శ్రీ చాగంటి కరభయ్యగారు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు కోగంటి దుర్గామల్లికార్జునరావు, టి. వీరాంజనేయులు గార్లు శ్రీ సుబ్బారావుగారి నటనా కౌశలమును కొనియాడారు.

టెండర్ నోటీసు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

బహిరంగ వేలం

పెండాల్ లోని 150 ప్రాథమికగల ఆనాజే సాహిరకం నిప్పన్ పద్ధతి ఇతర రకాల ప్రాథమికలను బహిరంగ వేలం ద్వారా అమ్మబడును.

1. హైద్రాబాదు- 6, హిమాయత్‌సాగర్ వద్ద ఉన్న గ్రామ సేవకుల శిక్షణ కేంద్రం క్షేత్రంలో ఒక్కయకరం పెండాల్ లోని ఆనాజేసాహిరకాల ప్రాథమికలు, దాదాపు ½ ఎకరంలో నిప్పన్ పద్ధతిపై 90 రకాలు పై శిక్షణ కేంద్రం క్షేత్రంలోని ప్రాథమికతోటలో 1963 ఫిబ్రవరి 21 వ తేదీన మ. 2 గంటలకు బహిరంగ వేలం ద్వారా అమ్మబడును.
2. వేలంలో పాల్గొనదలచే వారు వేలానికి ముందు రు 1000 లను డిపాజిటుగా జమచేయాలి.
3. ఎక్కువ పాట పాడి వేలంలో నెగ్గిన వారు పై రు 1000 లు డిపాజిటుకు అదనముగా వేలంపాటలో 25 శాతం మొత్తాన్ని డిపాజిటు చేయాలి. ఇది సెక్యూరిటి డిపాజిటుగా పరిగణింపబడుతుంది,
4. 1963 ఫిబ్రవరి 25 వ తేదీ నుండి ప్రాథమిక శోధన ప్రారంభం అయ్యి, 1963 ఏప్రిల్ 15వ తేదీతో అంతమవాలి. ఎట్టి పరిస్థితిలోనూ యీ కాలాన్ని పొడిగించడం జరగదు.
5. వేలంలో పాల్గొనదలచే వారు కార్యాలయం పనిచేసే రోజులలో ఉ. 8 గంటలనుండి మ. 11-30 గంటలవరకు. మ 2 గంటల నుండి సా 5 గంటల వరకు ప్రిన్సిపాల్ అనుమతితో తోటను పరిశీలించవచ్చు.
6. హైద్రాబాదు-6, రాజేంద్రనగర్ లోని గ్రామసేవకుల శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ నుండి అమ్మకానికి సంబంధించిన షరతులు ఇతర వివరాలను తెలుసుకోవచ్చు.

ప్రిన్సిపాల్

క్రొత్తది.... శ్రేష్ఠమైనది
శ్రేష్ఠమైనది.... అభివృద్ధిచేయబడినది
స్వస్తిక్ 777 బారుసబ్బు
క్రొత్త స్వస్తిక్ 777 బారు సబ్బు అభివృద్ధి చేయబడింది. అది బట్టలను పాడుచేయదు. అది పొడువు చేకూరుస్తుంది. మరియు ఆఖరయే వరకు నురుగును యిస్తుంది.
MADE IN INDIA Swastik Oil Mills Ltd Bombay Swastik 777
స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి-1
Shilpi-SOM 3 Tel

16 వ సంయుక్త వారం
సారథి స్టూడియోస్ :
ఆత్మబంధువు
దర్శకత్వం : రామకృష్ణ
దీపక్ సెలెక్టు
హైదరాబాద్ బొలారం.
ఆటట : 2.00, 7.30, 10.30.
—న వ యు గ.

10 వ సంయుక్త వారం
ఈగల్ ఫిలిమ్స్ :
ప్రొఫెసర్
(ఈస్టుమన్ కలర్)

PROFESSOR
శా: మల్లికపూర్, కల్పన, లలితాపవార్.
సంగీతం : శంకర్ జైకిషన్
దర్శకత్వం : లేఖ్ టాండన్
రాయల్ - హైదరాబాద్
నటరాజ్ - (సికింద్రాబాద్) (నూతన థియేటర్)
ఆటలు: 2.30, 7.30, 10.30.
—మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
ఎస్. బి. లక్ష్మన్స్ సమర్పించు:
అన్నా - నవ్వితి
దర్శకత్వం: హృషికేశ్ ముఖర్జీ
సంగీతం శంకర్ జైకిషన్
శా: దేవానంద్, సాధన, సంధ్యారాయ్, నజీర్ హుసేన్, ముక్రి, లీలాచిట్నీస్, అన్వర్.
ఐసంత్ & అజంతా
హైదరాబాద్ సికింద్రాబాద్.
ఆటలు: 2.15, 7.30, 10.30. ఆటలు: 2.30 7.30, 10.30.
మరియు హబీబ్-(నాంపల్లి) అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

మావద్ద దొరకు గ్రంథములు
విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు
శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత
"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము
ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము
(1) గోవిందరామాయణము
సీతాకళ్యాణము (బాలకాండ) (డెమ్మీసైజు 179 పేజీలు) } రూ. 8 మాత్రమే
(2) గోవిందరామాయణము
సీతావియోగము (ఉత్తరకాండ) (డెమ్మీసైజు 128 పేజీలు) } రూ. 8 మాత్రమే
భవాని భట్టాచార్య విరచిత
(3) సోమెసీ హంగర్సు - నవల (తెలుగు అనువాదము) డెమ్మీసైజు 311 పేజీలు (పోస్టేజీవేరే) } రూ. 2-00
కీ॥ శే॥ కురుగంటి సీతారామయ్యగారు ప్రచురణలు.
(1) కురుగంటి కథావళి రూ. 1-50
(2) షడ్దర్శనములు రూ. 1-00
(3) కురుగంటి వ్యాస లహరి రూ. 2-50
చైతన్యవంతమైన మహాయత్నంలో తెలుగువారి సాంఘిక జీవితానికి ప్రతిబింబం
శ్రీ పోరంకి దక్షిణామూర్తి: (నవల) నివేదన } రూ. 2-00
మేనేజరు,
గోలకొండ పత్రిక
బషీర్‌బాగ్ రోడ్, హైదరాబాద్

మెసర్స్ కాళ్వ సూర్యనారాయణ కమిషన్ ఏజంటు ఉస్మాన్‌గంజ్
ఫోన్ నెం 4412
హైదరాబాద్, ఫిబ్రవరి 1
(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు)	
పాలకుర్కులు బియ్యం	49.00 58.00
సుజ్జలు	51.00 59.00
నెం. 19 నెంబర్లు	51.00 58.00
దొడ్డబియ్యం	47.00 51.00
జనంగి	47.00 52.00
వానకరాలు	48.00 54.00
జంగారుతీగెలు	64.00 66.00
గొట్టెబియ్యం	42.00 46.00
24 నెంబర్లు	64.00 67.00
ఎస్. కె. కె. బియ్యం	63.00 65.00
కొత్త పాంబర్లు	52.00 60.00
వరంగల్ పాంబర్లు	62.00 76.00
మసుమతియ్యం	57.00 59.00
పచ్చజొన్నలు	26.50 27.75
చట్టజొన్నలు	29.00 34.00
తెల్లజొన్నలు	55.00 62.00
పసుపు	165.00 171.00
కందులు పెద్దవి	44.00 48.00
కందులు చిన్నవి	42.00 48.00
మినుములు	55.00 65.00
పెసలు	49.00 51.00
పెసలు	41.00 44.00
శనలు	26.00 29.50
జీలకర్ర	52.00 60.00
ఖరపతాయలు	150.00 210.00
చింతపండు	80.00 120.00
వుల్లిగడ్డ	18.00 28.00
యెల్లిగడ్డ	110.00 180.00
తెల్లనువ్వులు	85.00 108.00
ఆముదాలు	59.00 61.00
ధనియాలు	48.00 70.00
జీలకర్ర	66.00 70.00
ఇలాతిపల్కు పెద్దది	87.00 90.00
ఇలాతిపల్కు చిన్నది	67.00 70.00
బస్సిగోధుమలు	64.00 71.00
శర్బతి గోధుమలు	52.00 58.00
పత్తిగింజలు	86.00 87.50
కందిపప్పు పెద్దది	66.00 68.00
కందిపప్పుచిన్నది	63.00 65.00
సెనగపప్పు	54.00 64.00
మినుపపప్పు	86.00 88.00
పెసరపప్పు	64.00 65.00
పల్కుమాపె 10కిలోలు	15.68 15.81
కల్లిపిండి	24.50 25.70

హిందీ ప్రమాణ పత్ర వితరణోత్సవం

(స్వ. వి.)

ఖమ్మం, ఫిబ్ర 8

ఖమ్మం హిందీ మహా విద్యాలయ విద్యార్థుల ప్రమాణ పత్ర వితరణోత్సవము గత నెల 30 న స్థానిక ఆంధ్ర కాలి లో స్థానిక పాఠశాలావరణంలో జరుపబడింది. సభకు జిల్లా కలెక్టరు శ్రీ యం. అసదుల్లాసయీద్ అధ్యక్షత వహించారు.

మహావిద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీ ఎన్. శోభనాధ్యాచార్యులుగారు విద్యాలయ నిర్వహణ వివరాలను సంక్షిప్తంగా రిపోర్టు ద్వారా తెలియజేశారు. సభకు ఖమ్మం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వై. విశ్వనాథం సభా ప్రారంభంచేశారు. హిందీయావద్భారత దేశభాషగా రూపొందగలిగిన భాష అనీ, దక్షిణ భారతంలో హిందీ భాషా ప్రాచుర్యం విశేషంగా జరుగుతున్నదనీ. ఆంగ్లేయభాష యావత్ప్రపంచ సంధానక భాషగా ప్రవర్తిల్లుతూన్నట్లే హిందీ మన జాతీయ సమగ్రసమైక్యతా స్ఫూర్తికి అత్యంత ఉపకారి కాగలదనీ శ్రీ విశ్వనాథం తమ ప్రసంగంలో పేర్కొన్నారు.

ఈ ఉత్సవానికి ప్రత్యేకాహ్వానితులుగ దక్షిణభారత హిందీప్రచార సభ ప్రధానకార్యదర్శి శ్రీ చిట్టూరి లక్ష్మీనారాయణశర్మగారు పాల్గొన్నారు. శ్రీలక్ష్మీనారాయణగారు విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థుల దైనందిన మానసికాభివృద్ధికి భాషాభివృద్ధికి హిందీ ఎంతో తోడ్పడగలదన్నారు. మాతృభాష ఐన తెలుగు భాషలో ముందుగా చక్కటి పరిచయము కలిగించుకుంటూనే హిందీ భాషను అభ్యసించవచ్చుననీ, ఒక భాషను అభ్యసించడం ద్వారా మరో భాషను సులభంగా రాబట్టవచ్చుననీ ఇలా విద్యార్థులు నిరంతర శ్రమతో అభివృద్ధి చెందుతారని ఆశిస్తున్నామనీ అన్నారు. పట్టుదల, శ్రమశీలం కార్యసాఫల్యానికి సోపానాలని వారు తెలిపారు.

జిల్లా హిందీ ప్రేమిమండలి కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా ప్రసంగిస్తూ హిందీ భాష కేవలంవిద్యార్థులకు మాత్రమే కాకుండా ప్రభుత్వోద్యోగులకు ఇంకా ప్రతివ్యక్తికీ అవశ్య సంగ్రహణీయ మన్నారు. లోలోపల హిందీ ఆవశ్యకతను గుర్తిస్తూనే పైకి హిందీ అక్కరలేదని కొందరు వాదిస్తూవుండడం శోచనీయముగా వుంటున్నదనీ ఇంతవరకు భారత మహా సామ్రాజ్యానికి సమైక్యతా స్ఫూర్తిని కలిగించే జాతీయ భాష ఒక్కటి ఏర్పడకపోవడం, అందును గురించి విభిన్నాభిప్రాయాలు చెలరేగడం దురదృష్టమని అన్నారు. హిందీ వ్యతిరేకాభిప్రాయాలు కలవారు, అలా ప్రకటిస్తూన్నవారు కూడా తమ పిల్లలకు తప్పనిసరిగా హిందీని అభ్యసింపజేసి ఇతర రాష్ట్రాలలో ఉన్నతోద్యోగాలు కల్పించుకొంటున్నారనీ ఇట్టి స్వార్థపూరిత మనస్తత్వాన్ని దూరం చేసుకొని జాతీయాభివృద్ధికి కారకమైన హిందీభాషా వికాసానికి తద్వారా జాతీయైక్యతా వికాసానికి కృషిచేస్తారని ఆశిస్తున్నామనీ, తప్పక హిందీ అఖిల భారత జాతీయ భాషగా రూపొందగలదనీ అన్నారు.

రాజ్యసభ సభ్యులు శ్రీ కోట పున్నయ్య ప్రసంగిస్తూ అఖిల భారత స్థాయిలో హిందీ భాష అవసరం ఈనాడు యెంతైనా వుంది. పార్లమెంటు సభ్యునిగా నా అనుభవాన్ని పురస్కరించుకొని ఈ అవసరం తీవ్రముగా గుర్తించగలిగానని, యావద్భారత సంఘటితశక్తికి, జాతీయ ప్రయోజనానికి ఇది చాలా అవసరమనీ అన్నారు.

ఖమ్మం కళాశాల హిందీ ఉపన్యాసకులు శ్రీ యం.వి.వి. ఆర్. శర్మగారు హిందీ బోధనలోని వర్ధతులు భాషా వికాసాన్ని పేర్కొన్నారు.

దక్షిణభారత హిందీ ప్రచార సభ ఆంధ్రశాఖ కార్యదర్శి శ్రీ చిట్టూరి లక్ష్మీనారాయణ శర్మగారికి ఖమ్మం హిందీ ప్రేమిమండలి ప్రధాన కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా, కార్యదర్శులు శ్రీ కొలిపాక మధుసూదనరావు, కోశాధ్యక్షుడు శ్రీ యం. వి.ఎస్. లక్ష్మీనరసింహారావు హిందీ, విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీ ఎన్. శోభనాద్రి ఆచార్యులు, అధ్యాపకులు శ్రీ జి. రాజగోపాలం, శ్రీ వై. లక్ష్మయ్యగారలు, విద్యార్థులు ఘన స్వాగతం యిచ్చారు.

శ్రీ జి. రాజగోపాలంగారి కృతజ్ఞతలతో పత్సవ సమాప్తి అయింది, అనంతరం అల్పాహార విందు జరిగింది.

—....

వచ్చే ఆసియా, ఆఫ్రికా రాజ్యాల సమావేశంలో చైనా పన్నాగాలు

కీన్యా దినపత్రిక వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

టాంగనీకాలో మోషిలో జరగబోయే ఆఫ్రికా, ఆసియా ప్రజల సమైక్యతా సమావేశాన్ని, ఎవరి స్వార్థంకోసం వారు పెనుగులాడే కదనరంగంగా మార్చివేయడానికి చైనా పన్నాగాలు పన్నుతున్నట్లు ఆఫ్రికా నాయకులు పూర్తిగా గ్రహించి వున్నారని కీన్యా దినపత్రిక "డెయిలీ నేషన్" వ్యాఖ్యానించింది.

చైనా అధికసంఖ్యలో యీసమావేశానికి ప్రతినిధులను పంపుతున్నదన్న విషయంప్రస్తావించి ఇండియా-చైనాల సరిహద్దులలో ఆఫ్రికా దేశాల మద్దతు సంపాదించడానికి చైనా ప్రయత్నించేట్లయితే, ఆఫ్రికాలో ఇరిడియాకున్న మిత్రులకూ, రష్యా ప్రతినిదులకూ, కమ్యూనిస్టు కూటమిలోని రష్యా మిత్రులకు అది చాలా చికాకు కలిగించగలదనికూడా ఆపత్రిక వ్రాసింది:

ఆపత్రికలో యింకాయిలా వుంది "తటస్థ విధానాన్ని అవలంబించే రాజ్యాలు యీసమావేశంలో ఎంతో మెలకువతో మెలగవలసి వుంటుంది. ఎందుకంటే. సమావేశపు తీర్మానాలను, చర్చల తీరుతెన్నులను తమకు సుముఖంగా మార్చు చేసుకోవడంలో కమ్యూనిస్టులు సిద్ధహస్తులు.

ఇండియా, చైనాల సంఘర్షణలో ఆఫ్రికా రాజ్యాలను తమకు సుముఖంగా తిప్పుకోడం కోసం చైనా ప్రతినిధివర్గం మోషీ సమావేశంలో యీ వివాదాన్ని లేవనెత్తుందనడంలో సందేహం లేదు.

ఇందువల్ల ఆఫ్రికాలోని ఇండియా మిత్రులకు ఎంత చికాకు కలుగుతుందో, చైనాతో అంతః కలహాలలో తగులుకున్న రష్యా ప్రతినిదులకూ; వారి కమ్యూనిస్టుకూటమి మిత్రులకు కూడా అంతే చికాకు కలుగుతుంది.

నిజానికి యీసమావేశం, ఎవరి ప్రయోజనాలకోసం వారు పెనుగులాడే కదనరంగంగా మారిపోయే అవకాశం వుంది. ఆఫ్రికా ఆసియా రాజ్యాల దృష్ట్యా నిజంగా అవసరమైనసమస్యలపై సహేతుకంగా చర్చ జరిపే అవకాశమే దీనివల్ల మటుమాయమైపోతుంది. కాని ప్రధానమైన ఆఫ్రికా రాజ్యాల ప్రతినిధులు యీసమావేశాన్ని పనికట్టక పోలేదు. దీనిని నివారించడానికి వారు సర్వశక్తులా ప్రయత్నించి తీరుతారు."



పంటచేలలో కలుపుమొక్కల నిర్మూలనకు ఉపయోగింపబడుతున్న ఆధునిక వ్యవసాయపరికరం

రాష్ట్రంలో ఎన్. సి. సి నిరుడు సాధించిన ప్రగతి

ఆంధ్ర ప్రదేశ్‌లో యన్. సి, సి, కి 1.62వ సం, ఒక విజయోత్సాహ సంవత్సరం గత సంవత్సరం కొత్త ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ దినోత్సవం పరేడులో ఇంటర్-సర్కిల్ ఛాంపియన్ షిప్పు బానర్‌ను మన దళం సంపాదించింది.

1962వ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విజయ సంకేతాన్ని అరిదించింది. గత సరవత్సరం కొత్త ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ దినోత్సవం పరేడులో పాల్గొన్నమన యన్. సి.సి. దళ ఇంటర్-సర్కిల్ చాంపియన్ షిప్పు బానర్‌ను గెలుచుకుంది. దీనికితోడు ఆంధ్రప్రదేశ్ కెడెట్లు వ్యక్తిగతంగా దిగువ ప్రోఫీలను గెలుచుకున్నారు.

ఆ, ఇంటర్-సర్కిల్ డ్రిల్లుపోటీ, ఆ, ఇంటర్-సర్కిల్ లైన్ డ్రిసింగ్. ఇ. ఇంటర్-సర్కిల్ సమయపాలన, లైన్ డిసిప్లిన్ పోటీ, ఈ. ఇంటర్-సర్కిల్ టగ్గాటుపోటీ, ఉ, అఖిల భారత జూనియర్ డివిజన్ ఘాటింగ్ ట్రోఫి. ఊ. ఇంటర్-సర్కిల్ గార్డ్ మౌంటింగ్ పోటీ, రన్నర్స్ అప్, ఋ ఇంటర్-సర్కిల్ ఉత్తమ ఒ.టి. యు కెడెటు (కెడెటు మహ్మద్ సలీము ఋ: గీరు.)

రాష్ట్రంలోని యన్. సి, సి. మధ్యాసు సర్కిల్ నెం 2 కింద ఉన్నప్పుడు 1956వ సంవత్సరంలోనూ, ఆంధ్రప్రదేశ్ సర్కిల్ హెడ్‌క్వార్టర్స్‌ను ఏర్పాటు చేసిన తర్వాత 1958వ సంవత్సరములోనూ బానర్లను గెలుచుకుని ఆంధ్రప్రదేశ్ విశిష్టస్థానాన్ని నిలుపుకుంది. 1959 నుండి 1961 వరకు వరుసగా మూడు సంవత్సరాలు యీ రాష్ట్రము బానర్‌కు రన్నర్స్ అప్‌గా ఉండింది. 1962 జూలైలో కళాశాల విద్యార్థులుఎంతో ఉత్సాహంగా యన్. సి. సి. లో చేరారు, నిర్ణీతకార్యక్రమము ప్రకారము సాధారణ శిక్షణ పూర్తిచేయబడింది. నెల్లూరులోని 8వ ఆంధ్రబటాలియన్‌ను 2 క్వాయెలను 4క్వాయ్‌ల బటాలియన్‌కు మార్చడము, 10 జూనియర్ డివిజన్ ట్రూపులు. 45 ఎ. సి. సి. ప్లాటూన్లు. 100 యన్.సి.సి క్వాయ్‌లను పెంచడంద్వారా యన్. సి. సి. ని విస్తరించడము జరిగింది.

1962వ సం.లో అన్ని డివిజనులకు మొత్తము, 11 వార్షిక శిక్షణ శిబిరాలను నిర్వహించారు ఆంధ్రప్రదేశ్ గవర్నరు, జనరల్ శ్రీ నగేష్ ఒక శిబిరాన్ని సందర్శించి అక్కడి ఏర్పాట్లకు సంతృప్తి వెల్లడించారు.

ఆత్యయిక పరిస్థితికారణముగా 1962వ సం. రిపబ్లికు దినోత్సవంలో పాల్గొనే కెడెట్ల సంఖ్య 76 నుంచి 5కు తగ్గించబడింది. దీనివల్ల యీ సంవత్సరం ఆంధ్రాష్ట్రీయపోటీ నిర్వహించబడలేదు. అయినా భారత దేశములో కంటిన్యూటీ డ్రిల్లులో ఉత్తమస్థానము పొందిన బొల్లారంలోని జిల్లా పరిషత్తు పాఠశాల జూనియర్ డివిజన్ వీర్‌వింగ్ దళాన్ని డ్రిల్లు ప్రదర్శనార్థమై ప్రత్యేకంగా న్యూఢిల్లీ పిలిపించారు.

1962వ సం.లో ప్రస్తుము వున్న 80 క్వాయ్‌లను కలుపుకుని 448 యన్. సి. సి. రైఫిల్ క్వాయ్‌లనుయెక్కువ చేయడం ద్వారా రాష్ట్రం మొత్తములో కొత్తగా 19 యన్. సి, సి. రైఫిల్సు బటాలియన్‌లకు పెంచడం జరుగుతుంది. రైఫిల్సులో సహా అన్ని సీనియర్ డివిజన్ యూనిట్లలో మొత్తము 56000 కెడెట్లు ఉంటారు. దేహదారుఢ్యం గల కళాశాల విద్యార్థులందరినీ యన్. సి. సి. లో చేర్చుకోవాలని భారత దేశం ఆదేశించిన విధముగా యీ పథకము సిద్ధము చేయబడింది.

ఈ విస్తరణ పథకం అమలుకు 148 కళాశాల ప్రొఫెసర్లను ఎన్నుకుని శిక్షణ ఇవ్వడం అవసరము. యీ ఎలక్షనులు పూర్తి అయినందువల్ల 1963 ఏప్రిల్ మే. జూన్ నెలలలో ఆంధ్రప్రదేశ్ కెడెట్ కార్ప్స్ డైరెక్టొరేటు ఈ ఆఫీసర్-కెడెట్లకు ఫీల్డ్ సమీపస్థశిక్షణ కొర్సులో 12వారాలు తీవ్రతర శిక్షణ ఇవ్వబడుతుంది,

చిత్రసీమ

మహాబలిపురంపై చలనచిత్రం

ఫిల్ము విభాగం తయారుచేసిన "మహాబలిపురం" అన్న డాక్యుమెంటరీ చిత్రాన్ని ఫిబ్రవరి 1వ తేదీన దేశమంతటా విడుదల చేయబడింది.

"సప్త దేవాలయాల"ని ప్రజలు సామాన్యంగా పిలిచే మహాబలిపుర కట్టడాలు దీనిలో వివరంగా చూపబడినాయి.

శిల్పనైపుణ్యం ప్రదర్శించే గుహాలు, జంతుశిల్పాలకు తగు ఉదాహరణగా చూపబడే ఏనుగులు, మొదలైనవాటిని మహాబలిపురంలో సముద్ర తీరంలో వున్న ఆ పురాతన దేవాలయాల ప్రక్కన చూడగల్గుతాము.

భారతీయ వార్తాచిత్రం

ఫిబ్రవరి 1వ తేదీన దేశమంతటా విడుదలచేయబడిన భారతీయ వార్తాచిత్రంలో జనవరి 26వ ఢిల్లీ, బొంబాయి నగరాలలో జరిగిన 8వ ఫ్లిక్కు దినోత్సవ వేడుకలు చూపబడినాయి.

పార్లమెంటు కొలంలో ప్రతిపాదనలను చర్చించటం, ఢిల్లీకి పోలిస్ విదేశీయాగమంత్రి ఆగమనం, రష్యా అంతరిక్ష విహారి నికోలియేవ్ ఢిల్లీలో ప్రధానమంత్రిని కలవటం, కలకత్తాలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదినోత్సవాలు, దేశంలో ఆర్డ్నెన్స్ కర్మాగారాలు నిర్వహిస్తున్న కార్యకలాపాలు మొదలైనవి ఈవార్తా చిత్రంలో చూపబడినాయి.

"విజయానికి మార్గం"

జాతీయ రక్షణకు ప్రజలు తమ వనరులను సమాయత్తపరచుకొనుట ద్వారా నేఫా, లధఖ్‌లో విదేశదురాక్రమణపై విజయం సాధించటానికి ఎలా వీలయ్యేది "విజయానికి మార్గం" అన్నట్టి ఆత్యవసర పరిస్థితికి సంబంధించిన చిన్న చిత్రంలో తెలుపబడింది.

ఈచిత్రం శుక్రవారంనాడు విడుదల చేయబడినది.

జాతీయ అత్యవసర పరిస్థితిపై చలన చిత్రాలు

ప్రైవేట్ నిర్మాతల కృషి సమన్వయం

న్యూఢిల్లీ, ఫిబ్రి 8

జాతీయ ఆత్యవసర పరిస్థితికి సంబంధించిన అంశాలపై చలన చిత్రాలను తయారు చేయటంలో ఫిల్ము విభాగము కార్యకలాపాలతో ప్రైవేట్ నిర్మాతల కృషిని సమన్వయ పరచటానికి చలనచిత్ర నిర్మాతలతోకూడిన ఎనిమిది మంది సభ్యులుగల సలహా సంఘాన్నొకదాన్ని యేర్పాటు చేయాలని భారత ప్రభుత్వము నిర్ణయించింది.

బొంబాయిలో భారతదేశపు చలనచిత్ర సూత్రధారి అధ్యక్షుడు ఈ సలహా సంఘానికి చైర్మన్‌గాను, బొంబాయిలోని ఫిల్ము విభాగము కంట్రోలర్ కన్వీనరుగాను ఉంటారు.

ఈ సంఘములోని యితరసభ్యులు: శ్రీ వి. శాంతారామ్. బొంబాయి; శ్రీ చిదానందదాస్ గుప్త. కలకత్తా; బొంబాయిలోని భారతీయచలనచిత్ర నిర్మాతల సంఘము, మద్రాసులోని దక్షిణ దేశపు ఫిల్ము ఛేంబర్ ఆఫ్ కామర్సు, బొంబాయిలోనిభారతదేశ డాక్యుమెంటరీ చిత్రనిర్మాతలసంఘం, కలకత్తాలోని తూర్పు భారతదేశ చలన చిత్ర సంఘము - ఈ సంఘాల అధ్యక్షులు.

పరీక్షలకు వెళ్లేవారికైనా రైల్వే కన్సెషన్ కల్పించండి

ఒక బీద విద్యార్థి విజ్ఞప్తి

హైదరాబాదు, ఫిబ్రవరి 8

శ్రీ ఎస్ వి. సర్వారావుగారిలా తెలుపుతున్నారు. :—

దేశములో యేర్పడిన అవాంతర పరిస్థితుల దృష్ట్యా పరీక్షత్సవము తీసుకొంటున్న పొదుపుచర్యలను పురస్కరించుకొని యింతవరకు యిస్తున్న రైల్వే కన్సెషన్‌ను ఈనెల 1 వ తేదీ నుంచి ఫలానా ఫలానా వారికి ఇవ్వటము మానివేసినట్లు రైల్వే అధికారులు ఒకప్రకటన చేశారు. రైల్వే అధికారులు చేసిన ఈ ప్రకటనలో విద్యార్థులకు విద్యావిషయకమైన రాకపోకలు, యాత్రలకు కూడ ఈ కన్సెషన్ సౌకర్యము యివ్వబడదని స్పష్టము చేయబడినది. పరీక్షలనిమిత్తము దూర ప్రాంతాలకు వెళ్ళే బీద విద్యార్థులకు, యిది ఒక అటేల సమస్యగా రూపొందినది. దూర ప్రాంతాలలో పరీక్షా కేంద్రాలకు వెళ్ళేది ఎక్కువగా బీద విద్యార్థులేనన్న సంగతి అందరూ ఎరిగినదే. పరీక్షల నిమిత్తము దూర ప్రాంతాలకు వెళ్ళే విద్యార్థులకయినా రైల్వేటికెట్ల కన్సెషన్ సౌకర్యము కల్పించవలసిదని రైల్వేఅధికారులు సెలవిచ్చారని, రాష్ట్ర ప్రభుత్వాలను అభ్యర్థిస్తున్నాను.

హైదరాబాద్ నగరంలో 107 మందికి కలరా వ్యాధి

ఇప్పటివరకు 7గురిమృతి, వ్యాధి ప్రబలకుండా జాగ్రత్తా చర్యలు

హైదరాబాదు, ఫిబ్ర 8

గడచిన ఐదు రోజులలో హైదరాబాద్ జ్వర ఆస్పత్రిలో, హైదరాబాద్ నగరంలోను, పరిసరాలలో కలరా వ్యాధి సోకిన వారు 107 మంది చేర్చబడగా వీరిలో ఏడుగురు చనిపోయారు.

జనవరి 30 వ తేదీన ఈ నగరం లో ఆస్పత్రిలో 17 కలరా రోగులు చేర్చబడగా ఈవ్యాధి ఇక్కడ బయలు దేరినటుల గ్రహింపబడినది. జనవరి 31వ తేదిన మరో ముగ్గురు ఈ వ్యాధి తగిలినవారు ఆస్పత్రిలో అడ్మిట్ అయినారు. ఆ తర్వాత మూడు రోజులలో 23, 30, 24 చొప్పున చేర్చబడినారు.

సిద్దిపేట సమీపంలో ఒక గ్రామమందు కలరా ఉందెనని అక్కడ నంతకు వెళ్లిన కొందరివల్ల ఈ వ్యాధి హైదరాబాదుకు వ్యాపించిందని ఇక్కడి ఆరోగ్య శాఖ అధికారులు భావిస్తున్నారు. మున్సిపల్ హెల్తు ఆఫీసర్ డాక్టర్ రామచందర్ కలరా వ్యాధి నిరోధ చర్యలు తీసుకోబడుతున్నాయని కలరా వ్యతిరేక టీకాలు వేస్తున్నారని తెలిపారు.

బోటు ప్రమాదంలో పది మంది మృతి

శేఖ్‌పూర్, ఫిబ్ర 8

ఇక్కడికి 56 మైళ్ళ దూరములో బ్రహ్మపుత్రా నది లోని చాందీఘాట్ వద్ద అన్వేషకబృందాలకు పదిశవాలు దొరికాయి. జనవరి 31 వ తేదీన ఒక దేశీ బోటు తలక్రిందులవడము వలన దానిలోని 11 మంది ప్రయాణీకులు నీట మునిగిపోయారు.

మీరు లాభముపొంది జాతికి సహాయం చేయండి
మా గొప్ప బహుమతి పథకమును ఉపయోగించుకోండి
(ఎగ్జిబిషన్ లోని స్టాల్ వద్ద మాత్రమే)
రు. 40/-ల కొన్న ప్రతిదానికి భారత ప్రభుత్వ ప్రీమియం బహుమతి బాండు రు. 5/-లది ఉచితముగా ఇవ్వబడును.
రు. 40/- కొన్నవాటిపైన 6% తగ్గింపు గలదు.
స్టాల్స్ మదర్శించండి:
రుంగ్టా & కంపెని
(A. A) సర్‌సిల్క్ లిమిటెడ్‌కు ఏజంట్లు

6-2-63 బుధవారం సా॥ 2-30 కు విడుదల
పద్మినీ పిక్చర్స్:
పెంపుడు కూతురు
(తెలుగు)



నిర్మాత, దర్శకుడు: వి. ఆర్. పంతులు.
సంగీతం: టి. జి. లింగప్ప.
శా: ఎన్. టి. రామారావు, హర్‌బాత్‌రాజ్, రేలంగి, రమణారెడ్డి, బాలకృష్ణ, లంకాసత్యం, దేవిక, రమాదేవి, అరుణశ్రీ, మాలతి.
కమల్ - హైదరాబాద్ అలంకార్ - సికింద్రాబాద్
ఆటలు: 2.30, 7.30, 10.30, గం.
మరియు మార్కండేయ-వరంగల్. రోజ్-కరీంనగర్

4 వ సంయుక్త వారం
ప్రేక్షకులందరిచే మెప్పుపొందినది.
ఫిలిమ్ ఫ్రెండ్స్:
11,000 లడ్డియాం
దర్శకత్వం: కె. ఎ. అబ్బాస్. సంగీతం: ఎన్. దత్తా.
శా: మాలాసిన్హా, భారత్‌భూషణ్, హెలెన్, వాదిర్, జీవిత్, జగ్‌దీప్‌కుమార్, సోనిసుల్తానా, నజీర్ కాశ్మీరి.
లిబర్టీ & ప్రకాశ్
హైదరాబాద్ హైదరాబాద్
ఆటలు: 2.45, 7.30, 10.00 గం.
—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరమునకు	...	రు 27/-
అర్ధ సంవత్సరమునకు	...	రు 14/-
మూడు నెలలకు	...	రు. 7/-
ఒక పత్రిక వెల		7 నయా పైసలు.

మూడునెలలకు తక్కువకాలము చందాతీసుకొనబడదు.
మేనేజరు,

Edited printed and published by N. Nrothamreddy M. A for the Golkonda publication Ltd at Golkonda Printing Press Hyderabad (A. P.)